ప్రజాశక్తి
ఆదివారం 29 జనవరి 2023
5
కర్నూలు

నేటి నుంచి వన్ మ్యాన్ కమిషన్ పర్యటన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

బెంట ఒరియా, బోయ, వాల్మీకుల సమస్యల అధ్యయనం, వారితో సమావేశమై వినతిపత్రాలను స్వీకరించేందుకు విశ్రాంత ఐఎఎస్ అధికారి ఐ.శ్యామ్యూల్ ఆనంద్ కుమార్ నేతృత్వంలో వన్ మ్యాన్ కమిషన్ ఆది, సోమవారాల్లో జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ పి.కోటేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు వెల్దుర్తి మండలం పిక్కిలివాని పల్లి, సిద్ధనగుట్ట గ్రామాల ప్రజలతో సమావేశమై, సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తారన్నారు. సంబంధిత వర్గాల ప్రజలు, నాయకులు, సంఘాలు, ప్రజాప్రతినిధులు సమావేశంలో పాల్గొని సమస్యలపై వన్ మ్యాన్ కమిషన్‌కు వినతిపత్రాలను సమర్పించవచ్చని తెలిపారు.

కార్డుదారులకు జొన్నలు

- రబీలో సాగు చేసిన జొన్నల సేకరణకు కసరత్తు
- క్వింటాల్ రూ.2970 మద్దతు ధర

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రేషన్ కార్డుదారులకు జొన్నలు ఉచితంగా అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రైతుల నుండి సేకరించిన జొన్నలను నేరుగా కార్డుదారులకే అందజేసేలా పౌరసరఫరాల శాఖ కసరత్తు చేపడుతుంది. రేషన్ కార్డుదారులకు కేవలం రేషన్ బియ్యంతో పాటు కందిపప్పు పంచదారను అందజేస్తున్నారు. వీటితోపాటు రాగులు, జొన్నలు కూడా కార్డుదారులకు అందజేయాలని పౌరసరఫరాల శాఖ ప్రణాళిక రూపొందించింది.

కర్నూలు జిల్లాలో అత్యధికంగా జొన్న పంటను రైతులు సాగు చేస్తారు. రబీలో సాగుచేసిన జొన్నలను సేకరించాలని పౌరసరఫరాల కార్పొరేషన్ కు బాధ్యతలను అప్పగించింది. కర్నూలు జిల్లాలో మొత్తం ఆరున్నర లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రస్తుతం కార్డుదారులకు ఉచితంగా ఐదు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నారు. బియ్యంతో పాటు జొన్నలను పంపిణీ చేసేందుకు సన్నదమయ్యారు. ఇటీవల జిల్లా జాయింట్ కలెక్టర్ రామసుందర్ రెడ్డి కార్డుదారులకు జొన్నల పంపిణీ పై వ్యవసాయ శాఖ , పౌరసరఫరాల శాఖ, మార్క్‌ఫెడ్ అధికారులతో సమీక్ష చేపట్టారు. కర్నూలు జిల్లాలోని రేషన్ కార్డుదారులకు అవసరమయ్యే జొన్నలను నేరుగా రైతుల నుండి తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. రైతులకు క్వింటాలు రూ.2970 కనీస మద్దతు ధర ప్రకారం వారి నుండి సేకరించాలని ఆదేశించారు. ఆయా మండలాల నుండి రైతుల నుండి పండించిన జొన్నలను తీసుకోనున్నారు. మార్చి నెలలో రేషన్ కంపెనీలో భాగంగా కార్డుదారులకు ఉచితంగా కిలో జొన్నలు అందజేయనున్నారు.

కార్డుదారులకు జొన్నలు పంపిణీకి చర్యలు

- డిఎస్‌ఒ రాజా రఘువీర్

జిల్లాలోని రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా జొన్నలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే అందుకు సంబంధించి జాయింట్ కలెక్టర్ కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతుల నుండి సేకరించిన జొన్నలను అనంతరం కార్డుదారులకు అందజేస్తాం.

అయ్యో పాపం.. పసిపాప...

- పుట్టిన ఆడ శిశువును కాలువలో పడేసిన వైనం
- కాలువలో తేలిన మృతదేహాన్ని చూసి తల్లడిల్లిన స్థానికులు

ప్రజాశక్తి - కోసిగి రూరల్

కోసిగిలోని బీరప్ప గుడి కాలనీ సమీపంలోని ఓ కాలువలో శనివారం ఆడ శిశువు మృతదేహం తేలియాడుతుండడం కలకలం సృష్టించింది. ఆ పసికందు నీటిలో కొట్టుకుంటూ ఊపిరాడక మృతి చెందింది. స్థానికులు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ.. ఎవరికి ఏ కష్టం వచ్చిందో చిన్నారిని ఇలా కాలువలో పడేశారని వాపోయారు.

ఒకటి, రెండు రోజుల్లోనే..!

కాలువలో తేలియాడుతున్న ఆడ శిశువును చూసిన వారు ఒకటి, రెండు రోజుల్లోపే జన్మించి ఉంటుందని చెబుతున్నారు. మృతదేహం ఉబ్బకపోవడాన్ని బట్టి పుట్టిన వెంటనే కాలువలో పడేసి వెళ్లిపోయినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ కాన్పులో చనిపోయిందా, లేక వివాహేతర సంబంధం వల్ల తీసి పడేశారా, లేకపోతే రైలులో నుంచి విసిరేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కోసిగి మేజర్ పంచాయతీ సర్పంచి అయ్యమ్మ సోదరుడు, వైసిపి నాయకులు రాజేష్ పంచాయతీ సిబ్బందిని తీసుకెళ్లి చిన్నారి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

మురుగుకాలువలో పడి ఉన్న శిశువు మృతదేహం

ప్రకృతి వ్యవసాయంతోనే మానవ మనుగడ

- జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పంటలను సాగు చేసిన ధాన్యాలను ఆహారంగా తినడం వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా, పర్యావరణం దెబ్బ తినకుండా భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన ప్రకృతి వనరులను అందించే దిశగా కృషి చేయాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వ్యవసాయ డిపిఎం చంద్ర శేఖర్, బెల్లం మహేశ్వర్ రెడ్డి శనివారం కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి సాగు చేస్తున్న పంట పొలాలకు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బండికే విజయలక్ష్మి రెండెకరాల పొలంలో 26 రకాల మొక్కలు అరటి, కాస్మిర్ ఆపిల్ , కొబ్బరి, మునగ, అడ్డసరం, రేగి పండు, సీతాఫలం, రామఫలం, నిమ్మ, టేకు, పనస, లక్ష్మణ ఫలం, జామ, ఎర్ర చందనం, సపోట, బొప్పాయి, మామిడి, సిల్వర్ ఓక్, స్టార్ ఫ్రూట్, చెరుకు, ఉసిరి, కంది, బంతి, వంగ, చిక్కుడు, టమోటా, మిర్చి, గోంగూర వంటి పంటలను సాగు చేస్తున్నారని అన్నారు. ఈ పొలంలో వారు పర్యటించిన తర్వాత ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులతో మాట్లాడుతూ ప్రకతికి అనుగుణంగా ప్రకృతి వ్యవసాయం పద్ధతులను పాటిస్తూ గోమూత్రం, గోపేడ, వేపఆకులు, స్థానిక వనరులతో ఘనజీవామృతం, ద్రవ జీవామృతం, బీజామృతం, నీమాఅస్త్రం, అగ్నిఅస్త్రం, బ్రహ్మ అస్త్రం, పంచగవ్య వంటివి వాడి సాగు విధానం పాటించడం వల్ల నేలలో జీవపదార్థం, భూసారం పెరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహారం తినడం వల్ల మానవారోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. అందుకు ప్రకృతి వ్యవసాయం దోహదపడుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పంటలను సాగు చేసి పండించిన ఆహారం తినడం వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా పర్యావరణం దెబ్బ తినకుండా భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన ప్రకృతి వనరులను అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. వ్యవసాయాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి పర్యావరణంగా స్థిరమైనదిగా తయారు చేయడానికి, రైతుల జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. విచ్చలవిడిగా రసాయనాలు, క్రిమిసంహారకాల వాడటంతో నేడు భూమి, నీరు, గాలి కలుషితమవుతున్నాయన్నారు. పర్యావ సానం గానే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయన్నారు. రుతువులు గతి తప్పి సకాలంలో వానలు కురవకుండా పోతున్నాయన్నారు. కరువులు కాటేస్తున్నయని, మంచినీళ్ల దొరకడం లేదని, నాణ్యమైన పంట పండడం లేదన్నారు. వాతావరణంలో గ్రీన్ హౌస్ వాయువులు చేరి ముప్పుగా పరిగణిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా మనందరం సామూహికంగా భూమికి మంచి చేస్తే రేపటి తరానికి సారవంతమైన నేలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ భవాని రాజ్, మురళి మోహన్ నాయుడు, మల్లికార్జున, యూనిట్ ఇన్చార్జిలు రామాంజనేయులు, జుబేర్, చెన్నకేశవులు ,మునిరాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం కింద తయారు చేస్తున్న ఎరువులను పరిశీలిస్తున్న మహేశ్వర్ రెడ్డి

వలసల నివారణకు కార్యాచరణ

- కలెక్టర్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పశ్చిమ ప్రాంతంలో వలసల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రెండు రోజుల్లోపు తనకు అందజేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆదోని ఏరియా డెవలప్‌మెంట్‌పై సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ పి.కోటేశ్వరరావు, జెసి ఎస్.రామ్‌సుందర్‌రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గత కొన్నేళ్లుగా పశ్చిమ ప్రాంతంలో వలసలను నివారించేందుకు వీలుగా ప్రత్యేక చర్యలను చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించి, నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటామన్నారు. మైక్రో ఇరిగేషన్ కు సంబంధించి సబ్సిడీ శాతాన్ని పెంచడం వల్ల రైతులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. హార్టికల్చర్‌కు సంబంధించి ఎగ్జాటిక్ పూలు, పండ్లు పెంచే దిశగా చర్యలు తీసుకోవడంతో పాటు వాటర్ హార్వెస్టింగ్ ద్వారా ఫామ్‌పాండ్స్, కమ్యూనిటీ ఫామ్‌పాండ్స్ ఏర్పాటు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మత్స్య శాఖకు సంబంధించి కొత్తగా చేపల కల్చర్ చేసే వాళ్ళకి సబ్సిడీ అందించడం ద్వారా కల్చర్‌ని మరింత పెంచవచ్చని అన్నారు. డిఆర్‌డిఎకు సంబంధించి స్త్రీనిధి, ఉన్నతిల ద్వారా పెట్టుబడి సాయం అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ... కోడుమూరు ప్రాంతంలో ఏర్పాటు చేసిన మహిళ మార్టును ఆదర్శంగా తీసుకొని ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ప్రోత్సాహకాలకు అనుమతులు

- జిల్లా పరిశ్రమల బోర్డు ప్రమోషన్ కమిటీ సమావేశం

పరిశ్రమల ప్రోత్సాహంలో జాప్యం లేకుండా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ పి.కోటేశ్వరరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్‌కు సంబంధించి వివిధ శాఖల అనుమతుల కోసం 29 దరఖాస్తులు రాగా 20 దరఖాస్తులను ఆమోదించినట్లు తెలిపారు. మిగిలిన 9 దరఖాస్తులను కూడా త్వరగా ఆమోదించేందుకు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. కర్నూలు జిల్లాకు సంబంధించి ఎక్స్‌పోర్ట్ యాక్షన్ ప్లాన్‌లో పత్తి, మిరప, కొర్రతో పాటు ఉల్లి, టమోటాను కూడా చేర్చినట్లు తెలిపారు. ఆదోని ప్రాంతంలో వలసలు నివారించేందుకు ఎమ్మిగనూరు ప్రాంతంలో ఎంఎస్ఎంఇ పార్క్ డెవలప్‌మెంట్ కోసం చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాంలో భాగంగా 108 యూనిట్లు లక్ష్యం ఉండగా 119 మంజూరు చేశామన్నారు. మంజూరయిన దరఖాస్తుల్లో 70 గ్రౌండ్ అయ్యాయని, వీటిలో 58 మార్జిన్ మనీ మంజూరయ్యాయని తెలిపారు. 34 దరఖాస్తులు బ్యాంకులో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహకాల కింద 45 క్లెయిమ్‌లకు రూ.2,96,46,009లు సబ్సిడీ మొత్తాన్ని సిఫార్సు చేసినట్లు చెప్పారు. ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ కింద రూ.2,88,53,614, పవర్ టారిఫ్ కింద రూ.7.78 లక్షలు, ఇంట్రెస్ట్ సబ్సిడీ కింద రూ.13,401 కాగా, ఈ మొత్తాన్ని పొందిన వారిలో ఎస్సీ 32, ఎస్టీ 7, జనరల్ 4, ఓబీసీ 2 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. క్లస్టర్ డెవలప్‌మెంట్‌పై రెండు క్లస్టర్లను రిజిస్టర్ చేసినట్లు చెప్పారు. ఈ అంశంపై మరింత దృష్టి సారించాలని ఆదేశించారు. ఎంఎస్ఎంఇకు సంబంధించి బ్రాహ్మణపల్లి, గుట్టపాడులో రెండు పరిశ్రమలకు ప్లాట్లు కేటాయించినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, ఇండస్ట్రీయల్ అసోసియేషన్ లోకల్ అథారిటీ ప్రెసిడెంట్ జి.రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

ఆదోని ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

డిఇఒతో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

డిఇఒను కలిసిన యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వెంకట రంగారెడ్డిని శనివారం యుటిఎఫ్ ప్రతినిధి బృందం కలిసి పలు సమస్యలను విన్నవించారు. జిల్లా సహాధ్యక్షులు రవికుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి హేమంత్ కుమార్, జిల్లా కార్యదర్శి నవీన్ పాటి, యుటిఎఫ్ నాయకులు రంగన్నలు ఉన్నారు. ఇటీవల ఉపాధ్యాయుల పని సర్దుబాటు , పదోన్నతుల కౌన్సిలింగ్ సంబంధించిన సమస్యలపై డిఇఒ దృష్టికి తెచ్చారు. స్కూల్ అసిస్టెంట్ తెలుగు , స్కూల్ అసిస్టెంట్ హిందీసర్ ప్లస్ ఉపాధ్యాయులపని సర్దుబాటు ఉత్తర్వులు రెండురోజుల్లో ఇస్తామని డిఇఒ వారికి హామీ ఇచ్చారు.

రబీ ఈ పంట నమోదును తప్పనిసరి : ఎఒ

ప్రజాశక్తి- సి బెళగల్

మండలంలో రబీ ఈ పంట నమోదును వేగవంతం చేయాలనీ ఎఒ మల్లేష్ కుమార్ సంబందించిన సిబ్బందితో అన్నారు. శనివారం పోలకల్, సి.బెళగల్‌లో గల రైతుభరోసా కేంద్రాలను ఆయన తనిఖీ చేసి సిబ్బంది పనితీరు బేస్‌గా ఉండాలని సూచించారు. ఎరువులు, మందులు సకాలంలో అందించి రైతులకు అందుబాటులో ఉండాలని రైతుభరోసా సేవలను విస్తృతం చేయాలని పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలో జగనన్న ఇళ్ల నిర్మాణాలను శరవేగం చేయాలని హౌసింగ్ ఎఇ సుమంత్ లబ్ధిదారులకు సూచించారు. శనివారం కంభద హాల్‌లో జగనన్న ఇళ్ల పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లా డారు. నిర్మాణానికి విడతలవారీగా ప్రభుత్వం బిల్లులు ఇస్తుందని సత్వరమే పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులతో అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్ లావణ్య, సిబ్బంది రంగన్న లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడుకుందాం : హఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైం : వక్ఫ్‌బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్టేట్ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ. హఫీజ్‌ఖాన్ సూచించారు. శనివారం ఎంఏ. హఫీజ్ ఖాన్ ఆధ్వర్యంలో కర్నూలు రాయల్ ఫంక్షన్ హాలులో కర్నూలు ముతవల్లి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డులో, ముతవల్లిలకు వస్తున్న సమస్యలు తెలుసుకున్నారు. వక్ఫ్ బోర్డు, మస్జీద్, దర్గా ఆస్తులను కాపాడుకోవడం లో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారను. గతంలో అన్యాక్రాంతం అయిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతోపాటు, ఉన్న ఆస్తులను కాపాడుకోవల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. వర్క్ బోర్డ్‌లో ఏమైనా సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా అధికారి మహబూబ్ బాషా, అడ్వకేట్ సలావుద్దీన్, కర్నూలు మునిసిపల్ కో -ఆప్షన్ మెంబర్ నయీమ్ పాషా, రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ మౌలానా మంజూర్, రాష్ట్ర ఉర్దూ అకాడమిక్ డైరెక్టర్ నూరుల్లా ఖాదిరి సాహెబ్ , జిల్లా వక్ఫ్ బోర్డు సెక్రటరీ దాదా బాషా సాహెబ్, జిల్లా వాక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఫైరోజ్, అబ్రర్ , పెద్దలు తదితరులు పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎ.గఫూర్

సుశీల నేత్రాలయలో ఎలాంటి కంటి సమస్యకైనా చెక్

- అత్యాధునిక పరికరాలు
- అనుభ వజ్ఞులైన వైద్యులతో చికిత్స

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మారిన జీవనశైలికి తోడు ఆహారపు అలవాట్లు వలన పలు రకాల వ్యాధులు చుట్టూ ముడుతున్నాయి. అలాంటి వాటిలో కంటి సమస్య ఒకటి. విటమిన్ లోపం లేదా మరి ఏదైనా కారణంతోనో 50 శాతం మంది కంటి సమస్యలతో బాధపడుతున్నారు. కంటి సమస్యలలో ప్రధానంగా కళ్ళు పొడి బారడం ,కండ్ల కళకలు, గ్లోకం, మైక్యులర్, డయాబెటిక్ రేటినోపతి ,కంటి శుక్లం, కంటి చూపు మందగించడం, మెల్లకన్ను ,అందత్వం తదితర కంటి సమస్యలు వేధిస్తున్నాయి. దీంతోపాటు విద్యార్థులలో అధిక శాతం చిన్న వయసులోనే కళ్ళద్దాలు ధరించవలసి వస్తుంది. ఇలాంటి సమస్యలను పరిష్కరించుకోవడానికి కంటి వైద్యులను సంప్రదించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన కర్నూలులో కంటి సమస్యలకు చెక్ పెట్టడానికి సుశీల నేత్రాలయ 27 యేళ్ల నుంచి నాణ్యమైన కంటి వైద్య చికిత్సలను అందిస్తుంది. ఒక చిన్న క్లినిక్ తో ప్రారంభమై నేడు కంటి వైద్య చికిత్స అందించడంలో అతిపెద్ద నెట్‌వర్క్ సృష్టించింది. కంటి సమస్యలు ఏవైనా వస్తే హైదరాబాదు లాంటి మహా నగరాల వైపు చూడాల్సిన అవసరం లేకుండా ఇప్పుడు మన కర్నూలు లోనే అనుభవజ్ఞులైన ప్రముఖ వైద్య స్పెషలిస్టులతో నిరంతర పర్యవేక్షణలో అత్యాధునిక పరికరాలతో చికిత్స అందిస్తున్నారు. సుశీల నేత్రాలయ హాస్పిటల్‌కు తెలంగాణ, కర్ణాటక నుంచి కూడా ప్రజలు వస్తారు. ఇక్కడ వైద్యం అందించే డాక్టర్లందరూ ఎంఎస్ తర్వాత ఫెల్లోషిప్ చేసిన వారే. ఇక్కడ పనిచేసే సిబ్బంది అంతా మంచి శిక్షణ పొందినవారే. సుశీలా నేత్రాలయలో కంటి సమస్య లలో ఒక్కో విభాగానికి ఒక్కో నిష్ణాతుడైన వైద్యుడు ఉన్నాడు. డాక్టర్ పి.సుధాకర్ రావు- ఫ్యాకో అండ్ రిఫ్రాక్టివ్ సర్జన్, ఎస్.సావిత్రి సుధాకర్- అబ్ట్రిటియన్ అండ్ గైనకాలజిస్ట్, పి.నేహా సుధాకర్- విట్రియో రెటినల్ సర్జన్, అలే విజయ- గ్లకోమా అండ్ ఫ్యాక్కో స్పెషలిస్ట్, వి. శ్రీ తేజ- విట్రియో రెటినల్ సర్జన్, ఎస్.జానకిరామ్- సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్, ఎస్.రాధిక-ఆక్యులోప్లాస్టిక్ సర్జన్, ఎస్ ఈశ్వర్- కార్నియా అండ్ ఫాకో స్పెషలిస్ట్, పి.రాఘవ్ ప్రీతం-కార్నియా అండ్ ఫాకో స్పెషలిస్ట్ ,చరిష్మా- జనరల్ ఆప్తమాలజిస్ట్, లావణ్య- అనస్తిషిష్, ఇందులో ముఖ్యంగా డాక్టర్ సుధాకర్ రావు ఆరు సార్లు బెస్ట్ డాక్టర్ అవార్డును కర్నూలు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. 2019లో బెస్ట్ టీచర్ గా స్టేట్ గవర్నమెంట్ స్కాచ్ అవార్డుతో సత్కరించింది. సుశీల నేత్రాలయ వారు ఇప్పటివరకు 100 పైగా ఫ్రీ క్యాంప్స్‌ను బిసి హాస్టల్లో ,ట్రైబల్ ఏరియాలలో నిర్వహించారు. కర్నూలు నగరంలోనే ప్రీ మెచ్యూర్ బేబీస్‌లో వచ్చే కంటి సమస్యలకు చికిత్స అందించే ఏకైక వైద్యురాలు కేవలం నేహా సుధాకర్ రావు మాత్రమే. ఒక్కో ప్రీ మెచ్యూర్ బేబీకి నాలుగు గంటల సమయం వెచ్చించి వైద్యం అందిస్తారు. ఇలాంటి ఎంతోమంది గొప్ప డాక్టర్లతో కంటి వైద్యంలో కర్నూలులోనే గొప్ప హాస్పిటల్ గా కీర్తించబడుతుంది సుశీల నేత్రాలయ. ఈ హాస్పిటల్లో ఇహెచ్ఎస్, ఇసిహెచ్ఎస్, ఎపిఎస్ఆర్‌టిసి , పోలీస్ ,ఏపీ ట్రాన్స్‌కో వారికి క్యాష్ లేస్ ట్రీట్మెంట్ సౌకర్యం ఉంది. కర్నూలు నగర ప్రజలందరూ ఉపయోగించు కుంటారని సుశీల నేత్రాలయ మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్‌రావు ఆకాంక్షించారు.

కర్నూలు సుశీల నేత్రాలయ భవనం

అల్ ఇండియా బ్యాడ్మింటన్‌లో ఆర్‌యుకు మూడో స్థానం

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

ఇటీవల జలంధర్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ పోటీలలో రాయలసీమ యూనివర్సిటీ జట్టు పాల్గొని మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా శనివారం యూనివర్సిటీ ఆవరణలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ శివ కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆర్‌యు విసి ఆచార్య ఆనందరావు మాట్లాడారు. దక్షిణ భారత స్థాయి నుండి అంతర్ విశ్వవిద్యాలయ స్థాయిలో రాయలసీమ యూనివర్సిటీ క్రీడాకారులు పథకాలే లక్ష్యంగా ముందుకు సాగారన్నారు. రాయలసీమ యూనివర్సిటీ జట్టు కెలో ఇండియా పోటీలకు అర్హత సాధించడం గర్వకారణమని అన్నారు. జట్టుకు కోచ్‌గా ఎస్ఆర్‌కెడిసి డైరెక్టర్ హేమంత్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

అభినందిస్తున్న విసి ఆనందరావు

హైడ్రోఫోనిక్స్ ద్వారా పంటల సాగు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

హైడ్రోఫోనిక్స్ ద్వారా పంటలు సాగు చేస్తే మట్టి, నీరు అవసరం ఉండదని ప్రిన్సిపల్ డాక్టర్ పి .కళావతి పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు),కు చెందిన తృతీయ సంవత్సర జీవశాస్త్రం విభాగాల విద్యార్థులు "లాంగ్ టర్మ్ఇంటర్న్‌షిప్" లో భాగంగా 'శుద్ధ గ్రీన్ ప్రైవేట్ లిమిటెడ్' వారి సౌజన్యంతో కళాశాలలో హైడ్రోఫోనిక్స్ యూనిట్లను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సాగుచేసిన ఆకుకూర పంటను కళాశాల ప్రిన్సిపల్ కు విద్యార్థులు అందజేశారు. హైడ్రోఫోనిక్స్ ద్వారా ఎటువంటి రసాయనాలు లేకుండా పంటలను ఉత్పత్తి చేయవచ్చునన్నారు. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ.సత్యనారాయణ, వృక్షశాస్త్ర విభాగాధిపతి కెవి.మధుసూదన్ అధ్యాపకులు జె.హేమంత్, బాషామోహిద్దిన్, షాజిదాబి, మధుసుధాకర్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.



విద్యార్థులతో ప్రిన్సిపల్ డాక్టర్ కళావతి

హోసన్న మందిరంలో 15వ వార్షికోత్సవ కూడికలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లాలోని బళ్లారి చౌరస్తా రోడ్డు పెట్రోల్ బంక్ ఎదురుగా హోసన్నా మందిరంలో కూడికలతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దైవ సేవకులు ఎలీషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు కూడా వసతులు సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు. ఆదివారం, సోమవారం రెండు రోజుల ప్రత్యేక వార్షికోత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. వాక్య పరిచారకులు పాస్టర్ రమేష్ , పాస్టర్ ఫ్రైడే పాల్ ప్రత్యేక వాక్యం చెబుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో హోసన్న మందిరం సంఘ సభ్యులు పాల్గొన్నారు. రాత్రి వేళలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

- హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, కమిషనర్ రఘునాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

కాలనీలో సౌకర్యాలను పరిశీలిస్తున్న పీడీ

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ పీడీ వెంకట నారాయణ, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. శనివారం జగన్నన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాలనీలో 5 వేల ఇళ్ల నిర్మాణాలు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 3 వేల ఇళ్లు బేస్ మట్టం వరకు వచ్చాయని తెలిపారు. ప్రయివేట్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ సౌజన్యంతో కాలనీలో ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. కాలనీలో ఇళ్ల నిర్మాణాలకు కావాల్సిన ఇసుక, నీటి వసతి కల్పించామని తెలిపారు. నిర్మాణాలకు కావాల్సిన నీటి వసతికి ఇబ్బందిగా ఉందని కన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రతినిధులు కోరగా పంపు సెట్లకు మోటార్లు అమర్చామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ సెక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రమోహన్, హౌసింగ్ ఎఇ ఆదినారాయణ ఉన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : ఎంపిడిఒ

ప్రజాశక్తి- దేవనకొండ

సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఒ

గ్రామ సచివాలయాల్లో పని చేసే సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపిడిఒ గౌరీదేవి హెచ్చరించారు. శనివారం దేవనకొండలోని రెండు సచివాలయాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, బయోమెట్రిక్ వివరాలను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. సమయ పాలనలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇఒఆర్‌డి సూర్యనారాయణ పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి : జెసి

ప్రజాశక్తి - చిప్పగిరి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న తహశీల్దార్, అధికారులు

భూముల సర్వేలో మున్ముందు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చేపట్టాలని జెసి రామసుందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. చిప్పగిరి తహశీల్దార్ లక్ష్మీనారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గుండాల నాయక్, సీనియర్ అసిస్టెంట్ మధు స్వామి, విఆర్‌ఒలు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడారు. భూముల రీసర్వేను ఫీల్డ్‌కు వెళ్లి, రైతులతో మాట్లాడి తప్పులకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. భవిష్యత్తులో రైతులకు సమస్యలు రాకుండా, వివాదాలు చోటుచేసుకున్నా పరిశీలించి సర్వేను వేగవంతం చేయాలని తెలిపారు. ల్యాండ్ సీలింగ్ భూములు, మిగులు భూములు, పరంపోగు భూములకు సంబంధించిన వివరాలను ఆధారాలతో రికార్డులు పంపాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో పారిశుధ్య లోపం, అంటువ్యాధులు వంటి వాటిపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని సూచించారు. కార్యదర్శులు బాలన్న, సురేంద్ర, నాయక్, రామాంజనేయులు పాల్గొన్నారు.

వైభవంగా పంచ రథోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో పంచ రథోత్సవాలను వైభవంగా నిర్వహించారు. శనివారం రథ సప్తమి సందర్భంగా రజత గజ వాహనంపై రాఘవేంద్రస్వామి చిత్రపటాన్ని, కొయ్య రథోత్సవంపై మధ్వాచార్యుల చిత్రపటాన్ని, రజత రథోత్సవంపై సత్యనారాయణ స్వామి చిత్రపటాన్ని, స్వర్ణ రథోత్సవంపై రాధాకృష్ణుల చిత్రపటాన్ని, నవరత్న స్వర్ణ రథోత్సవాలపై మూల రాముల చిత్రపటాన్ని, స్వర్ణ పల్లకిలో రాఘవేంద్రస్వామి బృందావన ప్రతిమను ఉంచి విశేష పూజలు నిర్వహించారు. పుష్పాలతో అర్చించి మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం శ్రీమఠం ప్రాకారంలో మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాహలం మధ్య వైభవంగా ఊరేగించారు. అంతకుముందు తెల్లవారుజామున రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని పూజారులు నిర్మాల్యం చేసి తులసి అర్చన, పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జోరుగా వరి నాట్లు...

- ఎల్‌ఎల్‌సి ద్వారా నీరందేనా..?
- తుంగభద్ర డ్యాంలో 52 టిఎంసిల నీటి నిల్వ
- అవుట్ ఫ్లో 8996 క్యూసెక్కులు

ప్రజాశక్తి - హొళగుంద

రబీ సీజన్ రెండో కారు కింద రైతులు వరి నాట్లు జోరుగా సాగు చేస్తున్నారు. ప్రస్తుతం తుంగభద్ర డ్యాంలో 52 టిఎంసిల నీరు నిల్వ ఉంది. రోజుకు 8,996 క్యూసెక్కుల నీటిని బయటకు విడుదల చేస్తున్నారు. రబీ సీజన్‌లో ఆంధ్రాకు రావాల్సిన సాగునీటి వాటాను అందించేందుకు తుంగభద్ర డ్యాం అధికారులు చేస్తున్న కృషి ఫలించేనా అని రైతులు ఎదురు చూస్తున్నారు. గత పదేళ్లుగా ఎప్పుడూ ఆంధ్రాకు రావాల్సిన వాటాను పూర్తిగా అందించేందుకు బోర్డు అధికారులు చేసిన కృషి ఫలించలేదు. ఆంధ్రా రాష్ట్ర అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఆంధ్రా వాటా తెచ్చుకోవడంలో సఫలీకృతులు కాలేదని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాదైనా ఆంధ్రాకు రావాల్సిన వాటా సక్రమంగా అందితే తాము చేసిన అప్పులు తీర్చి కుటుంబాన్ని పోషించుకుంటామని రైతులు కోరుతున్నారు.

కర్ణాటకలో జలచౌర్యానికి అడ్డుకట్ట పడేనా

కర్ణాటక రాష్ట్రంలో జరుగుతున్న జల చౌర్యానికి ఈ ఏడాదైనా అడ్డుకట్ట పడేనా అని రైతులు చర్చించుకుంటున్నారు. కర్ణాటక రాష్ట్రం హోస్పేట్ తుంగభద్ర డ్యాం నుంచి ఎల్‌ఎల్‌సి ద్వారా ఆంధ్రాకు నీరు చేరుకోవాల్సి ఉంది. అక్కడి నుంచి పూర్తిస్థాయిలో నీరు రాక ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలో ఉండాల్సిన నీటి నిల్వ ఉండకపోవడం ఇందుకు నిదర్శనం.

వరి నాట్లు వేస్తున్న మహిళలు

ఆరుతడి పంటలు వేసుకోండి

ఎల్‌ఎల్‌సి కింద సాగు చేస్తున్న రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని బోర్డు అధికారులు పత్రికల ద్వారా తెలపడమే కాకుండా దండోరా కూడా వేయించారు. వర్షాలు అధికంగా కురిసి తుంగభద్ర డ్యాంలో నీరు సమృద్ధిగా ఉన్నా ఇలా ఆరుతడి పంటలు వేసుకోవాలని బోర్డు అధికారులు సూచించడం బాధాకరమని రైతులు వాపోతున్నారు. వారి మాటను కూడా లెక్క చేయకుండా రైతులు వరి నాట్లు వేయడంలో ఆసక్తి చూపుతున్నారు. మార్చి 31 వరకు ఎల్‌ఎల్‌సి ద్వారా నీరు అందితే తప్ప వరి పంట చేతికి రాదు. ప్రస్తుత పరిస్థితి బోర్డు అధికారులకు సవాలుగా మారింది. ఆంధ్రాకు రావాల్సిన వాటాను పూర్తిస్థాయిలో అందించి రైతులకు ఆదుకుంటారో, తుంగభద్ర డ్యాంలో నీటి నిల్వ తగ్గిందని మధ్యలో నీటిని నిలిపేస్తారో వేచి చూడాలి.

ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రదీప్‌రెడ్డి

రైతుకు ప్రదీప్ రెడ్డి ఆర్థికసాయం

ప్రజాశక్తి - మంత్రాలయం

గాయపడిన ఎద్దు చికిత్స నిమిత్తం వైసిపి యువనేత ప్రదీప్ రెడ్డి రైతుకు శనివారం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లా అయిజ మండలం ఉత్తనూరులో వెలసిన శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు. ఉత్తనూరు తిరుమల రెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి ఆహ్వానం మేరకు మూడో రోజు జరుగుతున్న ఎద్దుల పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న ఓ ఎద్దు తీవ్రంగా గాయపడడం గమనించిన ఆయన స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల నగదును రైతుకు అందజేశారు. వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, నాయకులు బూదూరు లక్ష్మి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

పాదయాత్రతో మంత్రాలయం చేరుకున్న కర్ణాటక భక్తులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు కర్ణాటక భక్తులు పాదయాత్రతో శనివారం సాయంత్రం మంత్రాలయం చేరుకున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని సిరుగుప్ప సమీపంలో ఉన్న తెక్కలకోటకు చెందిన శ్రీరాఘవేంద్ర పాదయాత్ర కమిటీ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షులు కుమార్ నేతృత్వంలో సుమారు 500 మంది భక్తులు పాదయాత్ర చేపట్టారు. ఈ నెల 26న పాదయాత్రను ప్రారంభించి సుమారు వంద కిలోమీటర్ల దూరం నడిచి రాఘవేంద్రస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు వారికి ఫల మంత్రాక్షతలు అందజేసి ఆశీర్వదించారు.

ఐకమత్యంతో ముందుకెళ్లాలి

- జడ్‌పి వైస్ ఛైర్మన్ బుజ్జమ్మ
- కనకశ్రీ యూత్, మదాసి, మదారి కురువ రిజర్వేషన్ పరిరక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - హొళగుంద

కురువలు ఐకమత్యంతో ముందుకెళ్లాలని జడ్‌పి వైస్ ఛైర్మన్ కురువ బుజ్జమ్మ తెలిపారు. శనివారం మండలంలోని కోగిలతోట గ్రామంలో బుజ్జమ్మ చేతులమీదుగా కనకశ్రీ యూత్, మదాసి, మదారి కురువ రిజర్వేషన్ పరిరక్షణ సమితి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కురువలు ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా ఎదగాలని తెలిపారు. అలాగే హొళగుందలో కురువ సంఘం గౌరవాధ్యక్షులు కాలిక ప్రసాద్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కోగిలతోట ఉచ్చన్న, శేషప్ప, గాదిలింగ, నాగేంద్ర, లింగప్ప, యల్లప్ప, పెద్దహ్యాట మల్లయ్య, ఎర్రిస్వామి, పంపన్న, తిక్కప్ప, గర్జప్ప, ఈరన్న, వసికేరి, నాగరాజు, మూర్తి, శివబసవ, వీరేష్, హొళగుంద పటెప్ప, శివలింగ, సిద్ధలింగ, పెద్ద మంజు, సిద్ధప్ప, మల్లయ్య, పంప, గాదిలింగ, మంజు, సులువాయి మర్రిస్వామి, మల్లి, శివబసప్ప, రంగస్వామి, బాబన్న, మల్లయ్య, గంగాధర, రాజశేఖర్, మంజు, గోసి ఈరన్న, నర్సప్ప, మల్లి, జనార్ధన, సురేష్, అంబన్న, జడిమూర్తి, మహేష్, బోగోటి, శివలింగ, ఈరన్న పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కాంగ్రెస్ ఇన్‌ఛార్జీగా దేవి శెట్టి ప్రకాష్

ప్రజాశక్తి - ఆదోని

కాంగ్రెస్ ఆదోని నియోజకవర్గ ఇన్‌ఛార్జీగా దేవిశెట్టి ప్రకాష్‌ను నియమిస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు నియామక పత్రాలు విడుదల చేశారు. శనివారం కాంగ్రెస్ జిల్లా కమిటీ లేఖ విడుదల చేసినట్లు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ దేవి శెట్టి ప్రకాష్ తెలిపారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు ఆదోని నియోజకవర్గ ఇన్‌ఛార్జీగా దేవిశెట్టి ప్రకాష్‌ను నియమిస్తున్నట్లు సుధాకర్ బాబు ఆ లేఖలో పేర్కొన్నారు.

ఎఇపై అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిని అరెస్టు చేయాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

చిప్పగిరి మండలం బంటనహాళ్ గ్రామంలో దళితుడైన విద్యుత్ ఎఇ ఉలిగప్పపై అనుచితంగా మాట్లాడి, కొట్టేందుకు వెళ్లిన డీలర్ బోయ శ్రీనివాసులుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని కెవిపిఎస్ మండల కార్యదర్శి బి.తిక్కప్ప డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడారు. కొన్ని నెలలుగా బిల్లు చెల్లించని శ్రీనివాసులు ఇంటికి విద్యుత్ అధికారులతో వెళ్లి విషయం చెప్పి విద్యుత్ కట్ చేయించడంతో జీర్ణించుకోలేని శ్రీనివాసులు ఎఇ ఉలిగప్పపై అనుచితంగా ప్రవర్తించారని తెలిపారు. 'నేను నాయకుని. నా ఇంటికే కరెంట్ కట్ చేస్తారా' అంటూ బూతులు తిట్టడంతోపాటు కొట్టేందుకు వెళ్లారని చెప్పారు. దళితుడైన అధికారి ఇంటికొచ్చి ప్రశ్నించడాన్ని సహించలేకనే దుర్మార్గంగా ప్రవర్తించారని, శ్రీనివాసులుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
E.P. NO. 57/ 2022 in O.S. No. 487 / 2015

U.మల్లికార్జున. ...D.H.R
-Vs-
P.నాగరాజు. ...J.Dr

J.Dr కు ఆర్డర్ 21 రూలు 22 ప్రకారం నోటీసులు

P. నాగరాజు తండ్రి లేట్ P. సుబ్బరాజు, వ్యాపారం, ఇంటి నం. 87/1163-1, N.G .R కాలనీ, రెవెన్యూ కాలనీ, కర్నూలు.

పై నంబరు దావా డిక్రీ అయి 2 సం.లు దాటినందున డిక్రీని ఎందుకుగాను అమలు జరుపకూడదో తెలుపుటకు గాను 07-02-2023 వ తేదిన వాయిదా ఉన్నది. ఇందులో J.Dr అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 07-02-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 07-02-2023

Y.జయరాజు
D.H.R పరం న్యాయవాది,
కర్నూలు.

పస లేని మున్సిపల్ కౌన్సిల్...

- 'పాస్.. పాస్' అంటూ ముగిసిన సమావేశం

ప్రజాశక్తి - ఆదోని

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఉండాల్సిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం పస లేకుండా సాగింది. అజెండాలోని అంశాలు చర్చించకుండానే 'పాస్.. పాస్' అంటూ కౌన్సిలర్లు సమావేశం ముగించారు. అంతకుముందు పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఛైర్మన్ శాంత అధ్యక్షతన సమావేశం జరిగింది. పట్టణంలోని రోడ్లు వెడల్పు లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, పారిశుధ్య లోపం వల్ల శివారు ప్రాంతాల్లో ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నా నివారించడంలో అధికారుల విఫలం చెందారని ఆయా కాలనీవాసులు వాపోతున్నారు. సమస్యలు ప్రస్తావన లేకుండానే కేవలం గంట వ్యవధిలోనే సమావేశం ముగించడంతో ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు.

ఆదోని పట్టణంలోని రాజశ్రీ కాంప్లెక్స్‌కు నామమాత్రపు పన్ను వసూలు చేయడం ఏమిటని కౌన్సిలర్ బాలాజీ అభ్యంతర వ్యక్తం చేశారు. చిన్న ఇళ్లకు సైతం రూ.వేలల్లో పన్ను వస్తోందని, వ్యాపార సముదాయమైన ఆ భవనాలకు ఎందుకు పన్ను తగ్గిస్తున్నారో చెప్పాలని రెవెన్యూ ఆఫీసర్ అస్లాం బాషను నిలదీశారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ చలపతి తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటు నాటి నుంచి నేమ్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి నిలదీశారు. నేమ్ బోర్డు ఏర్పాటు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. తమ వార్డులో అమృత్ స్కీం కింద పనులు జరిగాయని గుంతలు పూడ్చకుండా అధికారులు కాలయాపన చేయడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని కౌన్సిలర్ ఉస్మాన్ కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. తమ వార్డులోని సచివాలయానికి తాగునీటి వసతి కల్పించి ఉద్యోగుల సౌకర్యార్థం మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ లక్ష్మీదేవి విన్నవించారు. మిగతా సమస్యలన్నీ చర్చించకుండానే సమావేశం ముగించారు. అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి, వైస్ ఛైర్మన్‌లు నరసింహులు, మహ్మద్ గౌస్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, మున్సిపల్ డిప్యూటీ ఇంజినీర్లు రాజు నాయక్, వెంకట చలపతి రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్లు కృపాకర్, మదన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హరినాథ్, కౌన్సిలర్లు లోకేశ్వరి, కీర్తన, వసీం, రాజేశ్వర్ రెడ్డి, ఇంతియాజ్, పద్మ, కోఆప్షన్ సభ్యులు తిమ్మక్క ఉన్నారు.

సమస్యపై అధికారిని నిలదీస్తున్న కౌన్సిలర్లు

వివరణ ఇస్తున్న ఛైర్మన్ శాంత

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (ప్రో & ఎక్సైజ్) కోర్టులో
O.S NO. 830 / 2020

A.వీరప్రతాప్ శెట్టి. ...వాది
-Vs-
B.C.M. పుల్లయ్య. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్సు

B.C.M.పుల్లయ్య తండ్రి C.M.G. మద్దయ్య, డాక్టర్, ఇంటి నం. 87-13-2, ధనలక్ష్మీ నగర్ కల్లూరు (మం), కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో వాది ప్రతివాది నుండి దావా మొత్తము రూ. 3,44,000/- లు, ఇందుపైన ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 06-3-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 06-3-2023

U.సత్యపాల్ రెడ్డి,
G.P.శ్యామ్ సుందర్,
Y. మోహన్ రాజు,
వాది పరం న్యాయవాదులు,
కర్నూలు.

'ఉపాధి'ని సద్వినియోగం చేసుకోండి : ప్రత్యేకాధికారి

ప్రజాశక్తి- దేవనకొండ

జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి కూలీ ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి సిద్ధ లింగమూర్తి తెలిపారు. శనివారం మండలంలోని తెర్నేకల్ గ్రామంలో చెక్ డ్యామ్ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లరాదని, గ్రామంలోనే కల్పిస్తున్న ఉపాధి పనులకు వెళ్లాలని తెలిపారు. ఉపాధి పథకం కింద ఉచితంగా ఇస్తున్న మునగ, పండ్ల, పూల మొక్కలను వేసుకునే ఆసక్తి ఉన్న రైతులను గుర్తించాలని సిబ్బందికి సూచించారు.

జర్నలిస్టులపై వృత్తి పన్ను సరికాదు

- కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యులు నీలకంఠప్ప

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

అక్రిడిటేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టు కూడా వృత్తి పన్ను కింద సంవత్సరానికి రూ.2,500 చెల్లించాలని నోటీసులు జారీ చేయడం దారుణమని కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యులు నీలకంఠప్ప తెలిపారు. శనివారం కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అసలే చాలీచాలని జీతాలతో పనిచేసే పాత్రికేయులు, మండల విలేకరులపై వృత్తి పన్ను విధించడం దారుణమని వాపోయారు. ప్రజలకు ప్రతి క్షణం సమాచారం అందించే వృత్తిలో ఉన్న విలేకరులపై ఇలాంటి దారుణమైన నిర్ణయాలు తీసుకోవడం వైసిపికే చెల్లుతుందని మండిపడ్డారు. జర్నలిస్టుల పిల్లల విద్య అవసరాల నిమిత్తం ఫీజులో రీయింబర్స్‌మెంట్ కల్పించాలని, పక్కా ఇల్లు నిర్మించాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులు రైలులో ప్రయాణించేందుకు 50 శాతం రాయితీ ఉండేదని, దానిని మళ్లీ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు దిలీప్ ఢోకా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మారుతి రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయినాథ్, యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్, ఇర్ఫాన్, రాము పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నీలకంఠప్ప

లోకేష్ పాదయాత్రతో వైసిపిలో వణుకు

- టిడిపి నాయకులు
- 'యువగళం' విజయవంతం కావాలని సంఘీభావం

ప్రజాశక్తి - దేవనకొండ

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం పాదయాత్ర'తో వైసిపి నాయకుల్లో వణుకు మొదలైందని టిడిపి నాయకులు తెలిపారు. లోకేష్ చేపట్టిన 'యువగళం పాదయాత్ర' విజయవంతం కావాలని టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. శనివారం దేవనకొండ నుంచి టర్నింగ్ దాకా పాదయాత్ర చేపట్టారు. అనంతరం శ్రీఆంజనేయ స్వామి గుడి దగ్గర 101 టెంకాయలు కొట్టారు. అలాగే సినీ నటుడు తారకరత్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. యువత, కర్షకులు, రైతులు, బడుగు, బలహీన వర్గాల సమస్యలు తెలుసుకోవడానికి లోకేష్ 'యువగళం' పేరుతో పాదయాత్ర చేపడుతున్నారని తెలిపారు. పాదయాత్ర విజయవంతం అవుతుందని, వైసిపి ప్రభుత్వం జిఒ 1 తెచ్చి పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఇలాంటి జిఒలు ఎన్ని తెచ్చినా చంద్రబాబు రోడ్ షోలకు, పాదయాత్రకు వచ్చే జన ప్రభంజనాన్ని ఆపలేరని తెలిపారు. టిడిపి నాయకులు బడిగింజల రంగన్న, ఉచ్చీరప్ప, మలకన్న, డీలర్ బండ్లయ్య, మల్లయ్య, రామారావు నాయుడు, జనార్దన్ రెడ్డి, రమణారెడ్డి, బడే సాహెబ్, మల్లికార్జున గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ మస్తాన్, వెంకటస్వామి గౌడ్, తెలుగు యువత అధ్యక్షులు రాజా సాహెబ్, పొట్లపాడు వెంకటేష్, పల్లెదొడ్డి ఎంపిటిసి తిమ్మప్ప, కరిడికొండ సర్పంచి హనుమంతు, రాజగోపాల్ గౌడ్, టిఎన్‌ఎస్‌ఎఫ్ కార్యదర్శి పెద్దయ్య, నాగరాజు గౌడ్, బండగట్టు సుంకన్న, చాంద్, రామాంజి పాల్గొన్నారు.

దేవాలయం ఆవరణలో కొబ్బరికాయలు కొడుతున్న టిడిపి నాయకులు

అధికారుల నిర్లక్ష్యం.. అందని వేతనాలు

కౌతాళం : ఉపాధి హామీ చట్టంలో పని చేసిన కూలీలకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేతనాలు అందలేదని సిపిఎం సీనియర్ నాయకులు మల్లయ్య తెలిపారు. శనివారం ఎంపిడిఒ జగన్మోహన్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి కూలీలు పని చేసి 8 వారాలైనా వేతనాలు అందలేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి కూలీలు ఇబ్బంది పడుతుంటే సకాలంలో వేతనాలు అందించకుంటే ఎలా అని ప్రశ్నించారు. వేతనాలు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వలసలు పెరుగుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో వలసలు పెరగడానికి పరోక్షంగా ఉపాధి అధికారులే కారణమన్నారు. ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు అందించి వలసలు నివారించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉపాధి కూలీల ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఎం మండల కార్యదర్శి ఈరన్న, నాయకులు ఉల్లిగయ్య, వలీ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యాభివృద్ధి : ఎడిఎ

ఆలూరు : చిరుధాన్యాలతో ఆరోగ్యం అభివృద్ధి చెందుతుందని మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బిడి.వెంకటేశప్ప, ఎడిఎ సునీత తెలిపారు. శనివారం మండలంలోని హులేబీడు రైతు భరోసా కేంద్ర పరిధిలో చిరుధాన్యాల సాగుపై, వాటి ఆరోగ్య విలువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడారు. 2023ను చిరుధాన్యాల సంవత్సరంగా దేశం సూచన మేరకు ఐక్యరాజ్య సమితి ప్రకటించిందని తెలిపారు. చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెంచాలని, రోజువారీ ఆహారంగా తీసుకోవడం వల్ల అనేక రోగాలును అరికట్టవచ్చని చెప్పారు. ప్రభుత్వం గిట్టుబాటు ధరకు చిరుధాన్యాలను కొనుగోలు చేస్తుందని తెలిపారు. అంతకుముందు 'చిరు ధాన్యాలను సాగు చేసుకోవాల'ని నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఎఒ వెంకటేష్ గౌడ్, వెలుగు ఎపిఎం ఆంజనేయులు, ఎంపిటిసి రమేష్ పాల్గొన్నారు.

చెట్ల కింద చదువులు ఇంకెన్నాళ్లు

- నాడు - నేడు పనులపై అధికారుల నిర్లక్ష్యం
- ఎస్‌ఎఫ్‌ఐ, పిఎస్‌యు

ప్రజాశక్తి - నందవరం

నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సరైన తరగతి గదుల్లేక ఇబ్బందులు పడుతున్నారని, చెట్ల కింద చదువులు ఇంకెన్నాళ్లు అని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, పిఎస్‌యు జిల్లా కార్యదర్శి సురేష్ ప్రశ్నించారు. శనివారం ఆగిపోయిన పనులను పరిశీలించి, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నాబార్డు కింద నాడు-నేడు ద్వారా అదనపు తరగతి గదుల కోసం దాదాపు రూ.2 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఏళ్లు గడుస్తున్నా విద్యార్థులకు మాత్రం కొత్త గదుల్లో విద్యనభ్యసించే పరిస్థితులు లేవన్నారు. పనుల నిర్లక్ష్యంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణను కలిసి ఆలస్యం వెనుక కారణాలు ఏమిటని అడిగినట్లు తెలిపారు. 'నేను వచ్చి దాదాపు సంవత్సరం అవుతోంది. వచ్చిన వెంటనే పనులను వేగవంతం చేయించాం' అని సమాధానం చెప్పినట్లు తెలిపారు. అప్పటి ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయుల లచ్చప్పను అడుగగా 'పాఠశాలలో అదనపు గదుల నిర్మాణాలు నెమ్మదిగానే సాగుతున్నాయి. పనుల్లో రాజకీయ నాయకులు తలదూర్చడంతో, పేరెంట్స్ కమిటీ సభ్యులు కూడా మా మాట వినకపోవడంతో పనులు నెమ్మదిగా సాగుతున్నాయ'ని తెలిపారు. రాజకీయ నాయకులు, పేరెంట్స్ కమిటీ, పాఠశాల ఉపాధ్యాయులు రాజకీయాలు పక్కన పెట్టి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. లేకపోతే విద్యార్థి సంఘాల అధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు విజయ్, యంకన్న, నితీష్, రాజు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

నేమకల్లులో ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎపిఒ మాధవ శంకర్

'ఉపాధి'ని సద్వినియోగం చేసుకోండి

- ఎపిఒ మాధవ శంకర్

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎపిఒ మాధవ శంకర్ ఉపాధి కూలీలకు సూచించారు. శనివారం రామదుర్గం, నేమకల్లు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఉపాధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. నేమకల్లు పంచాయతీలో రోజూ దాదాపు 300 మంది కూలీలు పని చేస్తున్నారని చెప్పారు. రాబోవు రోజుల్లో కూలీల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. నిర్దేశిత కొలతల మేరకు పని చేస్తే రోజుకు రూ.250 వేతనం పొందవచ్చని తెలిపారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి ఇబ్బంది పడకుండా ఉన్న గ్రామాల్లోనే ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పిస్తామన్నారు. చెక్‌డ్యాంలలో పూడికతీత పనులు చేపట్టాలని, పని ప్రదేశంలో కూలీలకు ఇబ్బంది కలుగకుండా సౌకర్యాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు మారుతి, నాగరాజు పాల్గొన్నారు.

'ఎఫ్‌ఆర్‌ఎస్'ను రద్దు చేయాలి

- ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు

ప్రజాశక్తి - ఆదోని

మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఎఫ్‌ఆర్‌ఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కె.అజయ్ బాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి ప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం ఆదోని మున్సిపల్ కార్యాలయం దగ్గర అధ్యక్షులు ఒ.బి.నాగరాజు ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చాలా మంది పారిశుధ్య కార్మికులు ఉన్నత విద్యావంతులు కాకపోవడం, సెల్‌ఫోన్ కూడా అందుబాటులో లేకపోవడం వల్ల ఎఫ్‌ఆర్‌ఎస్ విధానంతో ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. 2019లో మరణించిన వారి స్థానంలో ఇప్పుడు ఉన్న విధానంలో పేర్లు చేర్చాలని, పనిముట్లు, బట్టలు, నూనె, సబ్బులు, సమ్మె కాలంలో ఒప్పంద ప్రకారం కార్మికులకు రావాల్సిన బకాయిలు మంజూరు చేయాలని కోరారు. ఎఫ్‌ఆర్‌ఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు, ఎల్లప్ప, స్వామిదాస్, జయరాజు, వెంకటేశులు, స్వామి, రాజు, వీరేష్ పాల్గొన్నారు.

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (స్పెషల్ మొబైల్) కోర్టులో
O.S NO. 819 / 2020

A.వీరప్రతాప్ శెట్టి. ...వాది
-Vs-
B.C.M.పుల్లయ్య. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్సు

B.C.M.పుల్లయ్య తండ్రి C.M.G. మద్దయ్య, డాక్టర్, ఇంటి నం. 87-13-2, ధనలక్ష్మీ నగర్ కల్లూరు (మం), కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో వాది ప్రతివాది నుండి దావా మొత్తము రూ. 4,26,000/- లు, ఇందుపైన ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 17-02-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 17-02-2023

U.సత్యపాల్ రెడ్డి,
G.P. శ్యామ్ సుందర్,
Y. మోహన్ రాజు,
వాది పరం న్యాయవాదులు
కర్నూలు.

మహారాజశ్రీ నంద్యాల జిల్లా ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం. 142/2017

కలబండి ప్రమీలమ్మ .... వాది
V/s.
1. బట్టు క్రిష్ణ మూర్తి
2. బట్టు జనార్థనుడు .... ప్రతివాదులు

ప్రతివాది నెం.2

భట్టు జనార్ధనుడు
తండ్రి : గురురాజు
వయస్సు 60 సం॥లు
ఇంటి నెంబరు 51/980/236, ఇందిరా నగర్, కర్నూలు సిటి, కర్నూలు జిల్లా.

ప్రతివాదికి నెంబరు 2కు దావా సమన్సు

వాది, ప్రతివాది నెంబరు 2 అయిన మీ పై, పై దావా వేసి ఉన్నారు. పై కేసు మీ హాజరు కొరకు 10/2/2023వ తేదీన వాయిదా ఉన్నది. కావున ఆ వాయిదా దినమున 10:30 గం॥కు పై కోర్టులో నీవు ప్రత్యక్షముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై నీవు పై దావాకు సంబంధించి నీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నను తెలుపుకొనవచ్చును. లేని యెడల పై కేసు విషయమున నీ పరోక్షమున పై కోర్టు వారు తీర్మానించెదరు.

పై కోర్టు వారి హుత్తర్వుల మేరకు
వాయిదా : 10/2/2023

అడ్రస్సు :
బి. నాగేష్, న్యాయవాది,
ఆత్మకూరు, నంద్యాల జిల్లా.
సెల్ : 98669 49355



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

తొలగించిన విజయ పాల డెయిరీ

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు
- జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా

వినతిపత్రం అందేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల

విజయ పాల డెయిరీలో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ కోశాధికారి పి.వెంకటలింగం డిమాండ్ చేశారు. దాదాపు 20 సంవత్సరాల నుంచి విజయ పాల డెయిరీలో పని చేస్తున్న కార్మికులను అక్రమంగా తొలగించడాన్ని, లేబర్ అధికారులు, యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శనివారం నంద్యాల తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ పాల డైరీ యాజమాన్యం గత 18 నుండి 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను నాలుగు నెలల కిందట తొలగించడం అన్యాయమని అన్నారు. అనేకసార్లు జిల్లా లేబర్ అధికారులకు, జిల్లా కలెక్టర్, జిల్ల జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇచ్చిన సందర్భంగా విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చి ఇప్పటికీ నాలుగు నెలలు గడుస్తున్నా యాజమాన్యం విధుల్లోకి తీసుకోకపోవడం బాధాకరమైన విషయమన్నారు. లేబర్ అధికారులు విజయ పాల డెయిరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం, అధికార రాజకీయ పార్టీలకు కొమ్ము కాయడమేనని, కార్మికులకు నష్టం కలిగించడమేనని అన్నారు. భవిష్యత్తులో అన్ని సంఘాలను కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని, ఆందోళనకు విజయ పాల డైరీ యాజమాన్యమే బాధ్యత వహించాలని తెలిపారు. కార్యక్రమంలో జైలాన్, పాల డైరీ కార్మికులు ప్రసాదు, సుబ్బయ్య, ప్రభాకరు నాగరాజు, గోపాల్, దస్తగిరి, కార్మికులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** నంద్యాల విజయ పాల డెయిరీలో పని చేస్తున్న కార్మికులను ఎలాంటి నోటీసు లేకుండా తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు, మండల ప్రధాన (మిగతా 6లో..)

పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి

- సూక్ష్మ పోషక లోపాలను అధిగమించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న పోషకాహార లోపం, సూక్ష్మ పోషక లోపాలున్న పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధిగమించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలావతిని ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాలులో బాలల పరిరక్షణపై స్త్రీ శిశు సంక్షేమం, వైద్య, విద్య, సంక్షేమ వసతి గృహాల పిల్లల బాగోగులపై సంబంధిత అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రోత్ మానిటరింగ్ రిజిస్టర్‌లో బరువు, ఎత్తు కొలతలను నమోదు చేయడంతో పాటు సూపర్వైజర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు నెలకు 25సార్లు కచ్చితంగా సెంటర్లను పర్యవేక్షించాలన్నారు. మెనూ ప్రకారం అంగన్వాడీ సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు, చంటి పిల్లలకు పోషకాహార పదార్థాల పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిడిపిఒలను ఆదేశించారు. బనగానపల్లె నియోజకవర్గంలో 74 శాతమే హాజరు వుందని, తక్కువగా ఉండడానికి కారణాలేమిటని సంబంధిత సిడిపిఒను ప్రశ్నించారు. జిల్లాలో బరువు తక్కువగా వున్న పిల్లలు 11,428 మంది వున్నారని, వారికి పోషకాహార పదార్థాలు ఇస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. ఆరోగ్యశాఖ రికార్డుల్లో 19,000 మంది గర్భిణులు నమోదైనట్లు చెబుతున్నారని, అంగన్వాడీ కేంద్రాల్లో 11,146 మంది గర్భిణీ నమోదైనట్లు చూపుతున్నారని... తేడా ఎక్కడ ఉందని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. నమోదైన గర్భిణులు డెలివరీ నిమిత్తం పక్క జిల్లా ప్రాంతాలకు వెళ్లడం, అర్బన్ ప్రాంతాల్లో అంగన్వాడీ రికార్డ్సులో నమోదు కావడం లేదని పిడి కలెక్టర్‌కు వివరించారు. అలాగే 10 నుండి 19 మధ్య కిషోర్ బాలికల డేటాను పకడ్బందీగా నిర్వహించా లన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలకు క్రమం తప్ప కుండా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన టీకాలు, మందులు సరఫరా చేయాలని ఆదేశించారు. సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ వెంకటరమణ, డిఆర్‌డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిఇఒ అనురాధ, సంక్షేమ శాఖ డిడి చింతామణి, బిసి సంక్షేమ అధికారి లక్ష్మీదేవి, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ జుబేదాబేగం, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ లలిత, డిసిపిఒ శారదా, అన్ని ప్రాజెక్టుల సిడిపిఒలు, మెడికల్ ఆఫీసర్లు, ఎస్బిసిసి కోఆర్డినేటర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గురురాజాలో ఘనంగా 66వ రాష్ట్ర స్థాయి

త్రో బాల్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల

శాంతి కపోతాలను ఎగురవేస్తున్న ముఖ్య అతిథులు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడా మైదానంలో శనివారం 66వ రాష్ట్ర స్థాయి త్రోబాల్ టోర్నమెంట్ అండర్-14 విభాగంలో బాలురు, బాలికల పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డా. పి దస్తగిరి రెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఎపి గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ వెంకట్రామి రెడ్డి, డాక్టర్ జి రామకృష్ణారెడ్డి, స్టేట్ త్రోబాల్ అబ్జర్వర్ అనిల్ కుమార్ హాజరయ్యారు. ముందుగా గురు రాఘవేంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు పెద్దిరెడ్డి తిమ్మారెడ్డికాంస్య విగ్రహానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. జాతీయ పతాకాన్ని ఎంపీ, ఎస్‌జిఎఫ్ పథకాన్ని ఎమ్మెల్సీ, క్రీడా పతాకాన్ని దస్తగిరి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ క్రీడాకారులు తమ శక్తియుక్తులను కూడగట్టుకొని చక్కగా ఆడాలన్నారు. న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తున్న కోచ్‌లు, అబ్జర్వర్లు నిష్పక్షపాత వైఖరితో క్రీడలు నిర్వహించాలని, అత్యుత్తమ ప్రతిభ కలిగిన వారిని మాత్రమే క్రీడలకు ఎంపిక చేయాలన్నారు. గురు రాఘవేంద్ర విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం ఏదో ఒక రీతిలో క్రీడలను ప్రోత్సహిస్తూ విద్యార్థుల విజయాలలో భాగస్వాములు కావడం ఆనంద దాయకమని కొని యాడారు. అనంతరం దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ తమ తండ్రి పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి స్మారకార్థం ఎస్‌జిఎఫ్ పర్యవేక్షణలో గురురాజా క్రీడా మైదానంలో విద్యార్థులకు మూడు రోజుల పాటు క్రీడా వసతి, భోజన, రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను మెరుగుపరచాలనే సదుద్దేశంతోనే ఈ క్రీడా టోర్నమెంట్‌కు తమ వంతు సహకారాన్ని అందించామన్నారు. ఐక్యమత్యంతో ఆడి ప్రతిభను మెరుగుపరచుకొని జాతీయస్థాయిలో రాష్ట్ర కీర్తి పతాకాన్ని ఎగుర వేయాలని ఆకాక్షించారు. అనంతరం గురు రాజా విద్యార్థుల శాస్త్రీయ ఆధునిక నృత్య ప్రదర్శనలు యోగా విన్యాసాలు ఆహుతులను అలరించాయి. అనంతరం గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్లు పి మౌలాలి రెడ్డి, షేక్షావలి రెడ్డి పాల్గొని అతిథులకు జ్ఞాపకాలు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నిమ్మకాయల సుధాకర్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ రమణారెడ్డి, ఎపి సిఎం కప్ కోఆర్డినేటర్ ఎపి రెడ్డి, కర్నూల్, నంద్యాల శాప్ చైర్మన్ శ్రీనాథ్, రవికుమార్, జాకీర్ హుస్సేన్, నాగేంద్ర, నాగరాజు పుల్లన్న, ఫిజికల్ డైరెక్టర్లు, టోర్నమెంట్ ప్రతినిధులు సుబ్బారావు, వీరయ్య ,రాజశేఖర్, రాజు, 13 జిల్లాల నుండి బాలురు, బాలికలు పాల్గొన్నారు.

నేరస్తులను పట్టుకునేందుకు సాంకేతికత సిద్ధం

- జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకునేందుకు సర్వం సిద్ధం చేశామని జిల్లా ఎస్‌పి కె.రఘు వీర్ రెడ్డి తెలిపారు. నంద్యాల జిల్లాలో గత వారం రోజుల నుండి ఫింగర్ ప్రింట్ యూనిట్‌లో నేరస్థలంలో నేరస్తుల ఆనవాళ్లు ఎలా సేకరించాలి, వాటిని సంబంధిత అధికారులకు ఎలా అందించాలనే విషయాలపై కొంత మంది పోలీసులకు శిక్షణ ఇచ్చి జిల్లాలోని అన్ని సబ్ డివిజన్‌లకు పంపుటకు సిద్ధం చేసిన వారిని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి వారికి కొన్ని సలహాలు, సూచనలు ఇచ్చి పంపారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఈ శిక్షణ కల్గిన పోలీసులు జిల్లాలోని అన్ని సబ్ డివిజన్‌లో ఉంటూ విధులను నిర్వర్తిస్తూ దొంగతనాలు, హత్యలు, మానభంగాలు మొదలగు నేరాలకు పాల్పడిన వ్యక్తులకు సంబంధించి కచ్చితమైన ఆధారాలను వెంటనే సేకరిస్తారని చెప్పారు. క్షణాలలో క్రైం స్పాట్ వాహనం సంఘటన స్థలానికి వెళ్లడంతో పాటు అక్కడ ఫొటోలు, వీడియో చిత్రీకరణ కూడా చేయడానికి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. గతంలో జిల్లా కేంద్రంలో క్లూస్ టీం ఉండేదని, కానీ ప్రతి సబ్ డివిజన్‌కు క్రైమ్ స్పాట్ వాహనంను కొత్తగా నంద్యాల జిల్లా ఏర్పాటు అయ్యాక వాహనాలతో శిక్షణ కలిగిన సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయించినట్లు తలెఇపారు. దూర ప్రాంతం నుండి క్లూస్ టీం వచ్చేలోగా ఆలస్యం కాకుండా వెంటనే విచారణ చేపట్టే విధంగా, ఖచ్చితమైన దోషులను పట్టుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు.

సూచనలు ఇస్తున్న జిల్లా ఎస్‌పి రఘువీర్ రెడ్డి

పాదయాత్రికుల ఏర్పాట్లను ఇఒ పరిశీలన

ప్రజాశక్తి - శ్రీశైలం

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పాదయాత్రగా వచ్చే భక్తుల ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వహణాధికారి తమ సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ ఆత్మకూరు మీదుగా పాదయాత్రగా వచ్చే యాత్రికులకు అటవీ, వైద్య ఆరోగ్య శాఖల సహకారులతో వివిధ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. పాదయాత్రగా వచ్చే యాత్రికులకు కైలాస ద్వారా వద్ద చేదు తీర్చుకునేందుకు చలువ పందిలను మంచినీటి సౌకర్యాన్ని విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కైలాస ద్వారా వద్ద 20 వేల లీటర్ల ఆర్సీసీ ట్యాంకును ఐదు వేల లీటర్లు నీటి సామర్థ్యం కలిగిన ఆరు సింటెక్స్ ట్యాంకులను ఏర్పాటు చేయాలన్నారు. భీముని కులను మెట్ల మార్గంలో 1000 లీటర్ల ట్యాంకులను ఎనిమిది చోట్ల ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నాగలూటి వద్ద ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమం నిర్వాహకులకు మంచినీరు తగిన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. నాగలూటి వద్ద కొలను శుభ్రం చేయించాలన్నారు. అదే విధంగా పెద్ద చెరువు వద్ద చలువ పందులు గత సంవత్సరములు ఏర్పాటు చేయాలన్నారు. పాదయాత్రగా వచ్చే భక్తులకు పెద్ద చెరువు వద్ద కంకణాల ధరించి ఏర్పాటు చేయాలన్నారు. కంకణాలు ధరించి పాదయాత్రగా వచ్చి యాత్రికులు స్వామి అమ్మవార్లని దర్శించుకునేందుకు ఎక్కువ సమయం వేచి ఉండకుండా విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

మాట్లాడుతున్న ఇఒ లవన్న

విరాళాన్ని అందజేస్తున్న సింగం వెంకట సుబ్బమ్మ

కాశీనాయన అన్నదానానికి రూ.50 వేలు విరాళం

ఆళ్లగడ్డ : కాశీనాయన అన్నదానానికి పట్టణంలోని తొమ్మండ్రు వీధికి చెందిన స్వర్గీయ సింగం వెంకటరామిరెడ్డి సతీమణి సింగం వెంకటసుబ్బమ్మ రూ.50 వేల విరాళాన్ని నిర్వాహకులకు శనివారం అందజేశారు. తన కుమారుడు సింగం భరత్ రెడ్డి జన్మదిన (ఆదివారం) సందర్భంగా ఈ విరాళాన్ని ఆమె అందజేశారు. అలాగే తన భర్త సింగం వెంకటరామిరెడ్డి, కుమారుడు సింగం శరత్ రెడ్డి జ్ఞాపకార్థం విరాళాన్ని అందించినట్లు ఆమె తెలిపారు. అన్నదాన కార్యక్రమాల్లో తన వంతు భాగస్వామ్యంగా విరాళాన్ని అందించినట్లు ఆమె ప్రకటించారు.

ఆర్‌బికెల్లో జొన్నలు కొనుగోలు : జెసి

నంద్యాల కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీజ్-5, సి-43 (మహేంద్ర), ఎం35-1, రాయచుర్ జొన్న, ఎన్టీజ్ 4, ఎన్టీజ్ 2, ఎన్ 13, ఎన్ 14, ఎం 15, సి ఎస్ వి 31, 41, శ్రీశైల రకపు జొన్నలను ప్రభుత్వ మద్దతు ధరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయుటకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులందరూ తమ సమీప రైతు భరోసా కేంద్రాలలో ఈ- క్రాప్, ఈకెవైసితో పాటు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని, వారు మాత్రమే కొనుగోలుకు అర్హులన్నారు. పౌర సరఫరాల సంస్థ రైతుల కల్లం వద్దకె వెళ్ళి జొన్నల నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఘనంగా లాలా లజపతిరాయ్ జయంతి

ఆళ్లగడ్డ : పట్టణంలోని కెవి సుబ్బారెడ్డి హైస్కూల్లో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఎపి ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ భాష, కార్యదర్శి ఓబన్న ఆధ్వర్యంలో కెవి సుబ్బారెడ్డి హైస్కూల్ లో ఉపాధ్యాయులు, విద్యార్థులు లాలా లజపతిరాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అరుణోదయ స్కూల్ హెచ్ఎం ఇమామ్ హుస్సేన్, విజయకుమార్ ఆచారి పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న అమీర్ బాషా, ఓబన్న తదితరులు

బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మించాలి

-బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మిస్తే శ్రీశైలం ప్రాజెక్టుకూ రక్షణ
- ఫిబ్రవరిలో ఢిల్లీ పెద్దలతో చర్చిస్తాం
- రాయలసీమ స్టీరింగ్ కమిటీ

ప్రజాశక్తి - కొత్తపల్లి

తెలంగాణ-ఆంధ్ర రాష్ట్రాల మధ్య నిర్మిస్తున్న తీగల వంతెన స్థానంలో బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మించాలని బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మిస్తే శ్రీశైలం ప్రాజెక్టుకు రక్షణగా ఉంటుందని ఫిబ్రవరి నెలలో ఢిల్లీ పెద్దలతో రాయలసీమ స్టీరింగ్ కమిటీ కలసి వివరిస్తామని రాయలసీమ స్టీరింగ్ కమిటీ కన్వీనర్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాజీమంత్రి ఆదినారాయణ రెడ్డి తెలిపారు. శనివారం కొత్తపల్లి మండలంలోని చలో సిద్దేశ్వరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయలసీమ జిల్లాల నుంచి పాల్గొన్న రైతులతో కలసి సంగమేశ్వర వరకు పాదయాత్రగా చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం రెండు రాష్ట్రాలను కలుపుతూ సిద్దేశ్వరం సోమశిల రెండు కొండల నడుమ తీగల వంతెన నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందని, ఈ తీగల వంతెన నిర్మాణం వల్ల ఈ ప్రాంతంలో ఉన్న రైతాంగానికి ఒరిగిందేమీ లేదని, బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మిస్తే నీటిని నిల్వ ఉంచుకోవడంతో పాటు రైతులందరికీ సాగునీరు అందించ వచ్చన్నారు. రాయలసీమ మేధావులందరూ రైతులు ఇప్పుడు మేల్కొనక పోతే తరతరాలు అభివృద్ధికి నోచుకోక బీడు భూములుగానే ఈ ప్రాంత పొలాలు ఉంటాయన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఉన్న 52 మంది ఎమ్మెల్యేలు 8 మంది ఎంపీలు రాయలసీమ సమస్యలను ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టుల గురించి ఏ ఒక్క రోజైనా లేవనెత్తారని మండిపడ్డారు. ఫిబ్రవరి నెలలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యులతో కలిసి ఢిల్లీ పెద్దలను కలవడం జరుగుతుందన్నారు. ఢిల్లీ పెద్దలు కూడా ఒప్పుకోకపోతే సీమ ప్రాంత వాసుల తడాఖా చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాయల సీమ స్టీరింగ్ కమిటీ సభ్యులు నవీన్ కుమార్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రామచంద్రయ్య యాదవ్, తులసి రెడ్డి, వేణుగోపాలరావు, రాయలసీమ సోషల్ మీడియా ఫోరం అధ్యక్షులు అశోక్ వర్ధన్, మండల నాయకులు రామచంద్రారెడ్డి, శంకర్ గౌడ్, సుబ్బరాయుడు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

డైరీని ఆవిష్కరిస్తున్న పశుసంవర్ధక శాఖ అధికారి

ఎఫ్‌ఆర్‌ఎస్ మినహాయింపు ఇవ్వండి

నంద్యాల రూరల్ : క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పార వెటర్నరీ ఉద్యోగులకు ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఎపి నాన్ గ్రాడ్యుయేట్స్ వెటర్నరీయన్స్ ఫెడరేషన్ నేతలు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నంద్యాల పట్టణంలోని జిల్లా హస్బెండరీ కార్యాలయంలో ఎపి నాన్ గ్రాడ్యుయేట్స్ వెటర్నరీయన్స్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు డిఏహెచ్ఓ డాక్టర్ ఓ నరసింహారావు, డివిజన్ డిడి డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి చేతుల మీదుగా నాన్ గ్రాడ్యుయేట్స్ వెటర్నరీయస్ ఫెడరేషన్ నూతన సంవత్సరం 2023 డైరీ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ముఖ హాజరు వలన గ్రామీణ స్థాయిలో పని చేస్తున్న పశు సంవర్ధక శాఖ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. క్షేత్రస్థాయిలో పశుసంవర్ధక శాఖలో జరుగుతున్న వ్యాక్సినేషన్, డివార్మింగ్ కార్యక్రమాలు, డాక్టర్ వైఎస్ఆర్ బీమా భీమా వంటి క్షేత్రస్థాయి పథకాలకు ఆటంకం కలుగుతుందని తెలిపారు. ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ, నంద్యాల డివిజన్‌లో పని చేస్తున్న పశుసంవర్ధక శాఖ సభ్యులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల వేధింపులు ఆపాలి

- బాధిత రైతు తలారి ఓబులేసు

ప్రజాశక్తి - శిరివెళ్ల

హక్కు అనుభవంలో ఉన్న తన వ్యవసాయ భూమిపై రెవెన్యూ అధికారులు తరచూ నోటీసులు జారీ చేస్తూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని శిరివెళ్ల మండలం గుంపురమాన్‌దిన్నె గ్రామానికి చెందిన రైతు తలారి ఓబులేసు కన్నీటిపర్యంతమయ్యారు. శనివారం శిరివెళ్లలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తన పూర్వీకుల హయాం నుండి 1956లో ఒక రిజిస్టరు, ఇటీవల మరొక రిజిస్టర్ కలిగి ఉన్న భూమిపై అడంగల్ వన్ బి, పట్టాదార్ పాస్ పుస్తకం, రిజిస్టర్ దస్తావేజులు, తదితర సంపూర్ణ రెవెన్యూ రికార్డులతో సాగులో ఉన్నా ఆళ్లగడ్డ మండల రెవెన్యూ అధికారులు గత కొన్ని సంవత్సరాల నుండి తరచూ నోటీసులు జారీ చేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని చెప్పారు. తన భార్య గుండెపోటుకు గురై ఆసుపత్రిపాలైందని విలపించారు. ఇకనైనా నోటీసులు పంపడం మానుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న బాధిత రైతు

ముస్లిం మైనార్టీ నాయకుడు మృతి

- నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

బనగానపల్లె : పట్టణంలోని స్టేట్ బ్యాంకు రోడ్‌లో నివాసముంటున్న డాక్టర్ ఖలీల్ రహిమాన్ కుమారుడు ముస్లిం మైనార్టీ నాయకులు మెడికల్ స్టోర్ జమీల్(50) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి అక్కడికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి తెలిపారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

మహానంది : మహానంది సమీపంలోని చెంచులక్ష్మి గూడెంలో చెంచులకు డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తహశీల్దార్ జనార్ధన్ శెట్టి, హర్ సెల్ఫ్ సభ్యులు శనివారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గిరిజనులకు వారి ఆరోగ్య భద్రత దృష్ట్యా స్వచ్ఛంద సంస్థ హర్ సెల్ఫ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేస్తుండడం అభినందనీయమన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ చెంచు కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.. ప్రభుత్వం తరుపున రావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.

నేడు అంధులకు ఆటల పోటీలు

నంద్యాల : సెయింట్ లూక్స్ అంధుల వసతి గృహంలో ఆదివారం లూయీ బ్రెయిలీ దినోత్సవ వేడుకలలో భాగంగా వివిధ రకాల ఆటల పోటీల నిర్వహించనున్నారు. విజేతలకు బహుమతులను ఇవ్వడానికి నంద్యాల వికలాంగుల సంక్షేమ సంఘం తరపున సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అంధుల సంక్షేమ సంఘం ప్రతనిధులు ఓబులేసుకు శనివారం అందచేశారు. కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘ కోఆర్డినేటర్ రమణయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చంద్ర మోహన్, లయన్స్ క్లబ్ ప్రాంతీయ చైర్మన్ కశెట్టీ చంద్ర శేఖర్, సీనియర్ సభ్యులు యూసుఫ్, తోట శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోండి

నంద్యాల కలెక్టరేట్ : వచ్చే వేసవిలో పట్టణంలో నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం మునిసిపల్ కమిషనర్ సి.రవి చంద్రారెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ రమణమూర్తి మునిసిపల్ ఏ ఈ లతో కలిసి మహానంది రోడ్డులో జరుగుతున్న హెడ్ వాటర్ వర్క్ పనులను పరిశీలించారు. రాబోవు వేసవిలో నీటి ఎద్దడిని పరిష్కరించడానికి, తగిన సమయాలలో సజావుగా నీటి సరఫరా జరుగుటకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సాయిబాబా నగర్, దేవనగర్-1, 2 వీసీ కాలనీ , సాదిక్ నగర్, విద్యా నగర్, నూనేపల్లి ఏరియా, బొమ్మలసత్రంలలో నీటి సరఫరా అంతరాయం లేకుండా పనులు త్వరతగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లను ఆదేశించారు.

ధ్వజస్తంభ ప్రతిష్ట వేడుకల్లో టిడిపి నేతలు

శిరివెల్ల : మండలంలోని కోటపాడు గ్రామంలో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న శ్రీ చెన్నకేశవ వీరభద్ర స్వాముల వారి ధ్వజస్తంభ ప్రతిష్ట వేడుకల్లో శనివారం టిడిపి యువనేత భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. స్వాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు వారికి ఆలయ ఈవో, ఆలయ చైర్మన్, పాలకమండలి సభ్యులు, మాజీ సర్పంచ్ కల్లూరి శకుంతల, శేష ఓబులరెడ్డి, నాయకులు మేళ తాళాలతో, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు పలికారు. భక్తులకు ఏర్పాట్లను సర్పంచి డి.హుస్సేన్ బి గుర్రప్ప, వంకదార పెద్ద సుబ్బ సత్యనారాయణ, ఇతర గ్రామ పెద్దలు పర్యవేక్షించారు.

ముత్తలూరులో ఘనంగా పార్వేట ఉత్సవాలు

రుద్రవరం : మండలంలోని ముత్తలూరు గ్రామంలో శనివారం అహోబిలం లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నరసాపురం గ్రామం నుంచి లక్ష్మీ నరసింహ స్వామి పారవేట ఉత్సవ పల్లకి గ్రామంలోకి చేరుకోగానే గ్రామ పెద్దలు ఉత్సవ పల్లకిని మంగళ వాయిద్యాలతో ఆహ్వానించి ఆనవాయితీ ప్రకారం తెలుపులపై కొలువుదీర్చి పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

'శాంతిరాం'లో ప్రాంగణ నియామకాలు

ప్రజాశక్తి - పాణ్యం

శాంతి రాం ఫార్మసీ కళాశాలలో శనివారం ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. బెంగళూరుకు చెందిన మెడి అసిస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి 32 మంది ఫార్మసీ విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి మధుసూదన్ తెలిపారు. ఇంటర్వ్యూలో విద్యార్థులు తమ ప్రతిభ చాటి రూ. 3 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు సాధించి సత్తా చాటుకున్నారని తెలిపారు. ఉత్తమ విద్యాబోధన, నైపుణ్యాభివృద్ధికి ఇస్తున్న శిక్షణ కారణంగానే తమ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు, అందుకు కృషి చేసిన ప్లేస్ మెంట్ సెల్ ప్రతినిధులకు, కళాశాల అధ్యాపకులకు ఆయన అభివందనలు

డాక్యుమెంట్ పోయినవి

గుటు పల్లె నూర్జ హన్ బి W/o అమీర్ హుస్సేన్. భీమవరం గ్రామం, నంద్యాల మండలము. Doc No: 1527/1981 భీమ వరం నుండి నంద్యాల కు బ్యాంక్ లోన్ కోరకు డాకు మెంట్స్ తీసుకొని ఆటోలో వస్తుండగా బ్యాగ్ పడిపోయింది ఎవరికైనా దొరికిన యెడల క్రింది ఫోన్ నంబర్ కు తెలుపగలరు. **9618103787.**

చిరుధాన్యాల సాగుతో అధిక ఆదాయం : ఏడిఎ

ప్రజాశక్తి - బేతంచర్ల

చిరుధాన్యాల సాగుతో రైతుకు అధికంగా ఆదాయం వస్తుందని డోన్ ఏడిఏ అశోక్ వర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామం రైతు భరోసా కేంద్రం నందు రైతులకు అవగాహన కల్పించారు. కమిషనర్ కార్యాలయం ఏవో సురేషన్, మండల ఏవో కిరణ్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చిరుధాన్యాల సాగుకు తక్కువ ఖర్చు అవుతుంద న్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా ఖోఖో పోటీలకు ఆత్మకూరు విద్యార్థి

ప్రజాశక్తి - ఆత్మకూర్

క్రీడా పోటీలకు ఎంపికైన మహబూబ్

ఈనెల 31వ తేదీ నుండి ఫిబ్రవరి 4 తేదీ వరకు మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో జరిగే ఖేలో ఇండియా ఖోఖో జాతీయ పోటీలకు ఆత్మకూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎస్.కె. మహబూబ్ ఎంపికయ్యారు. జాతీయస్థాయి పోటీలలో పాల్గొని రాష్ట్రానికి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని కర్నూలు జిల్లా ఖోఖో అసోసియేషన్ చైర్మన్ పుల్యాల నాగిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారుడికి నాగిరెడ్డి ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఖోఖో కోచ్ భూపతి రావు, కర్నూలు జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. ప్రభాకర్ పాల్గొన్నారు.

29న వన్ మ్యాన్ కమిషన్ పర్యటన

ప్రజాశక్తి - ప్యాపిలి

ఈనెల 29, 30న నియోజకవర్గంలో వన్‌మ్యాన్ కమిషన్ చైర్మన్ ఐఏఎస్ అధికారి శ్యాముల్ ఆనంద్ కుమార్ పర్యటిస్తున్నారని తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ శనివారం పేర్కొన్నారు. 29న ఉదయం 9:30 గంటల నుంచి 11 గంటల వరకుబోయ వాళ్ళ పల్లె,మాన్ దొడ్డి, కొట్టాల11.30 గంటల నుండి ఒంటిగంట వరకు డోన్ మండలం ధర్మవరం చను గొండ్ల గ్రామాల ప్రజలతో సమావేశమై సామాజిక ఆర్థిక సర్వే విచారణ నిర్వహిం చనున్నారన్నారు. 30న డోన్ ఆర్డీవో కార్యాలయంలో ఉదయం 10 నుండి 1 గంట వరకు పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తున్నారన్నారు. బెంట, ఒరియా, బోయ, వాల్మీకుల ఆధ్యయనంతో పాటు వారితో వారి వినతి పత్రాలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు : వైసిపి

ప్రజాశక్తి-డోన్

పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పేర్కొన్నారు. శనివారం డోన్ పట్టణంలోని 13 సచివాలయ పరిధిలోని 18వార్డు నందు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సచివాలయ సిబ్బంది పనితీరు వాలంటీర్ల పనితీరును ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కౌన్సిలర్లు మల్లికార్జున్ రెడ్డి, మహేశ్వరరెడ్డి,హరినాథ్ రెడ్డి, సుంకన్న,నాగేంద్ర,ఆర్ట్ రమణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంసలి నాగరాజు, డంకేష్, జనార్దన్, బాలు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథ సప్తమి వేడుకలు

ప్రజాశక్తి, నంద్యాల కలెక్టరేట్

నంద్యాలలోని భగవత్ సేవా సమాజ్ ప్రాంగణంలోని వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శనివారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. **రుద్రవరం :** రుద్రవరం సమీపంలోని వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు రథోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు మధుసూదన్ రెడ్డి, లింగం వెంకట రంగనాయకులు శెట్టి, ఈడిగ కానాల నరసింహులు పాల్గొన్నారు. **అవుకు :** మండలంలోని శివవరం గ్రామంలో వెలసిన సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, చల్లా విజయభాస్కర్ రెడ్డి, అవుకు మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, దివంగత ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి సతీమణి, అవుకు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, టిడిపి మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ, టిడిపి మండల నాయకులు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి స్వామివారిని దర్శించుకుని పూజలను నిర్వహించారు. ఆలయ పాలకవర్గం ప్రముఖులకు స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. **మహానంది :** మహానంది క్షేత్రంలో ఘనంగా రథసప్తమి వేడుకలను నిర్వహించారు. క్షేత్రంలోని రథశాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పాలకమండలి చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, ఆలయ వేద పండితులు, అర్చకులు, ఏఈఓ మధు, సిబ్బంది, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** నందికొట్కూరు నందిని సూర్య దేవాలయంలో రథసప్తమి వేడుకల పురస్కరించుకొని యువగళం పాదయాత్ర దిగ్విజయం కావాలని, నందమూరి తారకరత్న త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. నందికొట్కూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నరకాసురపాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఐటీడీపీ అధ్యక్షులు మూర్తుజావలి, మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షకీల్ అహ్మద్, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుల్తాన్, తెలుగు యువత నాయకులు మల్లికార్జున కుమార్ పాల్గొన్నారు.

రథసప్తమి వేడుకల్లో పాల్గొన్న కాకరవాడ చిన్న వెంకటస్వామి

కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఆత్మకూరు

మున్సిపల్ కార్మికులకు ఇబ్బంది కలిగించే ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేసి, పిఎఫ్ బకాయిలు చెల్లించాలని, హెల్త్ కార్డు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు ఏ.రణధీర్ పట్టణ కార్యదర్శి డి రామ్ నాయక్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గొడుగురాజులు డిమాండ్ చేశారు. శనివారం పాత మున్సిపల్ కార్యాలయం ముందర మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునిసిపల్ పారిశుద్ధ కార్మికులు గత అనేక సంవత్సరాల నుండి పారిశుద్ధ పనులు చేస్తూ వారు అనారోగ్య పాలు అయినా కూడా పట్టణ ప్రజలను కాపాడుకుంటూ వస్తూ ఉన్నారు అటువంటివారికి 60 సంవత్సరాలు దాటినవి అని కొంతమందిని విధుల నుండి తొలగించడం జరిగిందన్నారు. అనారోగ్యంగా ఉండి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అనేక సందర్భాల్లో డిమాండ్ చేసిన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. అధికారులు కారుణ్య నియామకాల వల్ల చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఉన్న అమలు చేయడం లేదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్మికులు సురేష్, రవి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

(5వ పేజీ తరువాయి..) కార్యదర్శి తాళ్ల రమేష్ బాబు ఆర్ఐకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇప్పటికైనా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. **వెలుగోడు :** తొలగంచిన విజయ పాల డెయిరి కార్మికులను యాజమాన్యం తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు నాయకులు ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి, తహశీల్దార్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసు రత్నం, రైతు సంఘం నాయకులు యాదాటి నాగేంద్రుడు, సిఐటియు మండల నాయకులు రామాంజనేయులు, మహమ్మద్ రఫీ, నాగమోహన్ ఎర్రబాషా తదితరులు పాల్గొని మాట్లాడారు. హక్కుల కోసం తమ సమస్యల సాధన కోసం యూనియన్ పెట్టుకున్నారనే కోపంతో విజయ పాల డెయిరీ యాజమాన్యం అక్రమంగా కార్మికులను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించారని పేర్కొన్నారు. కార్మికులను విధులకు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కి ఏసీఎల్ డిసిఎల్‌కు అనేక సందర్భాల్లో విన్నవించిన సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కార్మికులకు న్యాయం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎర్రబాషా, నూరుల్లా, రాముల, జాన్, నాయకులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** నంద్యాల విజయ పాల డెయిరిలో పనిచేస్తున్న కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, వైబి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఏ నోటీసు లేకుండా విధుల్లో నుంచి తొలగించిన కార్మికులను తిరిగి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా బేతంచెర్ల సిఐటియు ఆఫీసు నుండి సిఐటియు మండల ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు అధ్యక్షతన కార్మికుల పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి, స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న విజయ పాల డెయిరి కార్మికులను యాజమాన్యం గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఎటువంటి కారణం చూపించకుండా విధుల్లో నుంచి తొలగించడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై సిఐటియు నాయక బృందం అనేకసార్లు జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన తిరిగి విధుల్లోకి తీసుకునే విధంగా చర్యలు చేపడతామని హామీలు ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటికీ నాలుగు నెలలు గడుస్తున్నా విజయ పాల డైరీ యజమాన్యం కార్మికులను విధుల్లోకి తీసుకోకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాల్లో ఉదతం చేస్తామనీ, ఇందుకు విజయ పాల డైరీ యాజమాన్యమే పూర్తిగా బాధ్యత వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. అనంతరం బేతంచర్ల మండలం డిప్యూటీ తాసిల్దార్ సత్యదీప్‌కు కార్మిక నాయకత్వం వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మదన కృష్ణ స్వామి నాయుడు, జై శ్రీనివాసులు, ఎస్కే బాషా, మద్దయ్య, నూరుల్లా ఖాద్రి, మధు, మహేశ్వర్ రెడ్డి, నాగేశ్వరరావు, మాలిక్ బాష, వెంకట్ రాముడు, రాజు, మద్దిలేటి స్వామి, తదితరులు పాల్గొన్నారు.**బండి ఆత్మకూర్ :** విజయ పాల డెయిరిలో నోటీసు లేకుండా తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి రత్నమయ్య, సిఐటియు నాయకులు రాజు, వ్యకాసం నాయకులు సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** విజయ పాల డెయిరిలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు ఎం చిన్న మారన్న, సిఐటియు శ్రీశైలం మండల అధ్యక్షులు దర్శనం నాగరాజులు అన్నారు. ఈ మేరకు సుండి పెంట తహసిల్దార్ రాజేంద్ర సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల సహాయ కార్యదర్శి యం.మల్లికార్జున, కమిటీ సభ్యులు యం.గంగులు, ఆవులయ్య,యం.చిన్న వెంకట రామయ్య,యం. వెంకట నారాయణ, ఎస్. ఆనంద్, జి. కృష్ణ, రమేష్, బి.రామాంజనేయులు, జె.శ్రీనివాసులు, యస్.కె. బాష, మదన్ కృష్ణ, నాయుడు, మద్దయ్యా,మధు, నూరిల్లాఖాద్రి,మహేశ్వర రెడ్డి,నాగేశ్వరరావు,రాజు, వెంకట రాముడు, మాలిక్, బాష. మధు. సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** విజయ పాల డెయిరిలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు రణధీర్, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, డిప్యూటీ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సురేంద్ర, రైట్ భాష, రోషన్ వలి, భాస్కర్, గంగయ్య, శ్రీను, హతావుల్ల, రహిమాన్, మా భాష, కలిముల్లా, నాగరాజు, వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు : వినతి పత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

శ్రీశైలం ప్రాజెక్ట్ : వినతి పత్రం ఇస్తున్న నాయకులు

అమలాపురంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఆత్మకూర్

చెంచు గూడెంలలో వైద్య శిబిరాలు కార్యక్రమంలో భాగంగా బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అమలాపురం గూడెం నందు శనివారం నాడు వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్, డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ గిరిజనుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేపడుతున్న పలు ఆరోగ్య పథకాలను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. గూడెం లోని పిల్లలలో మరియు గర్భవతులలో రక్త హీనత నివారణకు అంగన్ వాడి నందు ప్రత్యేక పౌష్ఠికాహారం అందుతుం దని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రసవానికి వారం రోజుల ముందు నుంచే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆత్మకూరు నందు ఉచిత వసతి, ఉచిత భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గూడెంలోని గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, గిరిజనులు పాల్గొన్నారు.

30న బేతంచర్ల కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఈనెల 30వ తేదీన బేతంచెర్ల నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ కార్యాలయం నందు నిర్వహించ బడుతుందని నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు శనివారం తెలిపారు. ఈ సమావేశం నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి అధ్యక్షతన జరుగనుందని ఆయన తెలిపారు. కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు అందరూ తప్పక హాజరు కావాలని ఆయన తెలియజేశారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - బేతంచెర్ల

ప్రకృతి వ్యవసాయంతో అధికదిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ అన్నారు. శనివారం గొరుమను కొండ గ్రామం రైతు భరోసా కేంద్రంలో గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయంపై కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సుధాకర్, బాలరాజు, రమణయ్య, ఆది నారాయణ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామనాథం, రాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు

చైర్మన్ డాక్టర్ మారుప్ ఆసియా

ప్రజాశక్తి - ఆత్మకూర్

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ డాక్టర్ ఆసియా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న జగనన్న కాలనీల్లో అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముందుంటామని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని జగద్గురు మఠంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ వాలంటీర్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలను గుర్తించి సొంతింటి కల నెరవేర్చే విధంగా వైసీపీ ప్రభుత్వం ముందుకు పోతుంద న్నారు. ప్రభుత్వం లబ్ధిదారుల కేటాయించిన సలాలలో తపనిసరిగా ఇళ నిర్మాణం పనులను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలని ఆమె తెలిపారు. జగనన్న కాలనీల్లో మంచినీటి సదుపాయాలు, విద్యుత్ దీపాలు, డ్రైనేజీ కాలువలు, సిసి రోడ్లు, పలు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జగనన్న ఇళ్ల నిర్మాణ కమిటీ ముందుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమ ంలో మున్సిపల్ కమిషనర్ పెనుకొండ శ్రీనివాసరావు, తాసిల్దార్ ప్రకాష్ బాబు, హౌసింగ్ డిఇ ఉమామహేశ్వర రావు, హౌసింగ్ ఏఈ మెప్మో, సీఈవో భారతి, హౌసింగ్ స్పెషల్ అధికారి శ్యామల, మున్సిపాలిటీ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలన పోవాలి : టిడిపి

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

రాష్ట్రంలో వైసిపి పాలన పోవాలి అని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఇదేం కర్మ కార్యక్రమం భోజనం గ్రామంలో శనివారం టిడిపి సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, టిడిపి తెలుగు యువత శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షులు బి మల్లేశ్వర్ రెడ్డి, మండల టిడిపి కార్యదర్శి నందిపాటు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహేష్ రెడ్డి, బైరెడ్డి సుబ్బారెడ్డి, జాకీర్ ఖాన్, చలమయ్య, సర్పంచులు పెద్దన్న, ఎలగల రామచంద్రుడు, డిష్ రామలింగం, శంకర్, సుధాకర్ రెడ్డి, మనకెందుకు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

యువగలం మద్దతుగా ర్యాలీ

ప్యాపిలి : టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం విజయవంతం చేద్దాం అని టిడిపి బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై. నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. ప్యాపిలి మండల తెలుగు యువత నాయకులు చెల్లా అనుదీప్ ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు ప్యాపిలి నుండి కుప్పంకు శనివారం బయలు దేరారు. ఈ సందర్భంగా వై. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల మండలంలోని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం మండల సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ ధర్నాకు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.సుబ్బ రాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వ్యకాసం జిల్లా కార్యదర్శి కె.రాధాకృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్‌లు మాట్లాడారు. నంద్యాల మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములను అధికార పార్టీ నాయకులు. ప్రజాప్రతినిధులు భూ కబ్జాలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్న రెవెన్యూ అధికారు లకు ఏమాత్రం కనపడటం లేదన్నారు. నంద్యాల అర్బన్ ప్రాంతాలలో దాదాపు 12 వేల మందికి పైగా జగనన్న కాలనీ పేరుమీద లబ్ధిదారులను ఎంపిక చేశారని, కానీ వారు గుర్తించిన భూమి కోర్టులో కేసు పేరుతో ఇంటి స్థలం ఇవ్వడం లేదన్నారు. ఫిబ్రవరి 6న నంద్యాల కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టి అర్జీలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహ కార్యదర్శి సోమన్న, ఏఐటిసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, వ్యకాసం మండల కార్యదర్శి మహమ్మద్ భాష, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీదేవి పాల్గొన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
RURAL WATER SUPPLY & SANITATION DEPARTMENT
TENDER NOTICE
Tender Notice No: JTO/01/2022-23 Dated: 28-01-2023

Tenders are inviting in RWS&S(M) Sub Division, Dhone of Nandyal District for (1)Construction of CC open Drainage system from Nakka Rambhupal (H) to Rachabanda at Muddavaram village of Bethamcherla Mandal.Est Cost Rs 1.40Lakhs, (2) Construction of CC Open drainage System from Boya Lakshmi Devi (H)to Main road in SC Colony at Seetharampuram village of Bethamcherla Mandal. Est Cost Rs 2.60Lakhs (3) Construction of CC Open drainage System Along Maremma Gudi Rastha at Kolumulapallivillage of Bethamcherla Mandal Est Cost Rs 4.00Lakhs (4)Construction of CC OPen drainage from Back side of D.Nageswar Reddy (H)to M.Maddileti (H) at Thavisikonda village of Bethamcherla Mandal Est Cost Rs 4.00Lakhs (5) Construction of cc drain from madiga yellapa house to church in venkatapuram village of Dhone mandal Est Cost Rs 5.00Lakhs (6) Construction of cc open drainage system from munemma house to swpc shed in malayla village of Dhone mandal Est Cost Rs 5.00Lakhs (7) Construction of cc open drainage system from anganawadicentre to ramachandrudu doddi in b ramadurgam village of Dhone mandal Est Cost Rs 3.50Lakhs (8) Construction of cc drain from glsr to pedda vanka in eddupenta village of Dhone mandal Est Cost Rs 3.00Lakhs (9) Construction of cc drain from talari sunkanna house to peddavanka bridge in bonthiralla village of Dhone mandal Est Cost Rs 4.00Lakhs (10) Construction of cc drain from golla ramaih house tobonthirallaroad in mallempallivillage of Dhone mandal Est Cost Rs 6.00Lakhs(11) Construction of cc drain from harijana kasamma house to harijana mahendra house in u kothapalli in vilage of Dhone mandal Est Cost Rs 6.50Lakhs. Bid documents avaialable from 28-01-2023 to 12-02-2023 during office hours. Further details can be had from the undersigned and **Contact No is 9100122410**

Deputy Executive Engineer,
RWS&S(M) Sub Division, Dhone.

సచివాలయాన్ని జిల్లా అధికారి తనిఖీ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని 9వ సచివాలయాన్ని జిల్లా ఆర్థిక గణాంకాల అధికారి వేణుగోపాల్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన టౌన్ ప్లానింగ్, ఆర్థిక గణాంకాల గురించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన అహోబిల క్షేత్రానికి వెళ్లి ఆలయంలో కొలువుదిరిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

అడవి పందిని చంపిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలోని రిజర్వ్ ఫారెస్టు దగ్గరలో పొలంకు ఎలక్ట్రిక్ తీగల ద్వారా పందిని చంపిన వ్యక్తి పెద్ద రాముడును అదుపులోకి తీసుకున్నామని అటవీ శాఖ అధికారి కిషోర్ కుమార్ శనివారం తెలిపారు. అటవీ శాఖ అధికారి తెలిపిన వివరాల మేరకు డిఎఫ్ఓ వినీత్ కుమార్,రుద్రవరం రేంజర్ శ్రీపతినాయుడుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన వ్యక్తి అడవి పందిని చంపారన్న సమాచారంతో సోదాలు. జరిపామన్నారు. ముత్యాలపాడు గ్రామానికి చెందిన పెద్దరాముడు వద్ద 3 కేజీల మాంసం స్వాధీనం చేసుకుని చాగలమర్రి పశువైద్యశాలకు తరలించగా అక్కడ పశువైద్యులు అడవి పంది మాంసంగా గుర్తించారన్నారు. మాంసంను ఫారెస్టు క్వార్టర్స్ దహనం చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని సంబంధిత కేసు. నమోదు చేశామని వివరించారు. కార్యక్రమంలో ఎఫ్బీవోలు మదన్ గోపాల్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ మాదిగ సత్రానికి స్థలం కేటాయింపు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రములో ఆది జాంబవ సత్ర నిర్మాణానికి స్థలం కేటా యించిన్నట్లు సత్రం కమిటీ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. అన్నదాన సత్రం నిర్మాణానికి 50 సెంట్లు స్థలం క్షేత్రంలో కేటాయిస్తూ రాష్ట్ర దేవదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. సుదీర్ఘకాల అభ్యర్థుల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాదిగలకు స్థలం కేటాయించడం జరిగిందని వారన్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఈనెల 25వ తేదీన సత్రంకు స్థలం కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైల మహా క్షేత్రంలో ఈనెల 28వ తేదీన మొట్టమొదటిసారిగా మాదిగ కుల సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పా టు చేయడం జరిగిందని వారు తెలిపారు. మాది గ సత్ర నిర్మాణానికి అంకితభావంతో పనిచేసేవారు ముందుకు రావాలని కోరడం జరిగింది. హిందూ మాదిగ అన్నదాన సత్రం నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలని సహాయపడాలని వారు కోరారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - బనగానపల్లె

పతిరోజూ యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని యోగా గురువు ఇల్లూరి రామమూర్తి అన్నారు. శనివారం పట్టణంలో ని ఆర్యవైశ్య భవనంలో రథసప్తమిని పురస్కరిం చుకొని ప్రత్యేకంగా సూర్య నమస్కారాలు చేయించా రు. ఈ సందర్భంగా యోగా గురువు ఇల్లూరి రామ మూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ మాజీ అధ్యక్షులు జెడ్ వి కృష్ణారెడ్డి, బొబ్బల మద్దిలేటి రెడ్డి, గోపాల్, బొబ్బల దివాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు : ఎంపిడిఒ

ప్రజాశక్తి - రుద్రవరం

విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు తప్పవని ఎంపిడిఒ మధుసూదన రెడ్డి తెలిపారు. శనివారం రుద్రవరంలోని పెద్ద కంబలూరు సచివాలయాన్ని తనిఖీ చేశారు. వాలంటీర్లు సమయ పాలన పాటించాలని సూచించారు. వాలంటీర్లు వారంలో మూడుసార్లు బయోమెట్రిక్ హాజరు వెయ్యాలన్నారు. ఈ సర్వీసులు, సచివాలయంకి సంబంధించి మిగతా విషయాలపై తగు సూచనలు జారీ చేశారు.

మహారాజ శ్రీ డోన్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి.నెం.77/2022

మాల బాలమద్దయ్య. ...అర్జీదారు/డెబ్టర్

-వర్సెస్-

గొల్ల బాలఅయ్యన్న మరియు 35 మంది ఇతరులు ...రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

నంద్యాల జిల్లా (పాత కర్నూలు జిల్లా) శ్రీరంగాపురం గ్రామం, వెల్దుర్తి మండలం ప్రజలకు తెలియజేయడమేమనగా పై నెంబరులో ఐ.పిలో అర్జీదారు మాల బాలమద్దయ్య తండ్రి మాల పెద్ద తిమ్మన్న, వ్యాపారం, ఇంటి.నెం.5-133, శ్రీరంగాపురం గ్రామం, వెల్దుర్తి మండలం అను నతడు తనను దావాలాదారుగా తీర్మానం చేయమని కోరుతూ పై కోర్టులో ఐ.పి అర్జీ దాఖలు చేసినాడు ఇందుపైన ఎవ్వరికైనా ఏమైన అక్షేపణలు వున్న యెడల 6-2-2023 వ తేది పగలు 10.30 గంటలకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది:6-2-2023

పి.వి.యస్.రామ ప్రసాద్,
ఆర్.మంజులదేవి,
అర్జీదారు తరుపు న్యాయవాదులు.
కర్నూలు.

మహారాజశ్రీ నంద్యాల జిల్లా ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం. 41/2022

చక్రవరం మధుసుధన్ రాజు .... వాది

V/s.

చాకలి లింగస్వామి .... ప్రతివాది

ప్రతివాది

చాకలి లింగస్వామి
తండ్రి : చాకలి వేంకటస్వామి
వయస్సు 32 సం॥లు కురుకుంద గ్రామము,
ఆత్మకూరు మండలము, నంద్యాల జిల్లా.

ప్రతివాదికి దావా సమన్లు

వాది, ప్రతివాది అయిన మీపై, పై దావా వేసి ఉన్నారు.పై కేసు మీ హాజరు కొరకు 17/2/2023వ తేదీన వాయిదా ఉన్నది. కావున ఆ వాయిదా దినమున 10:30 గం॥కు పై కోర్టులో నీవు ప్రత్యక్షముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై నీవు పై దావాకు సంబంధించి నీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నను తెలుపుకొనవచ్చును. లేని యెడల పై కేసు విషయమున నీ పరోక్షమున పై కోర్టు వారు తీర్మానించెదరు.

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా : 17/2/2023

అడ్రస్సు :
జి. సుధాకరరెడ్డి, బి.కాం., బి.ఎల్.
న్యాయవాది,
ఆత్మకూరు మండలం,
నంద్యాల జిల్లా.
సెల్ : 9879250393

మహారాజశ్రీ ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం. 24/2020

శ్రీమతి కందుకూరి విజయమ్మ,
W/o. పూడిచెర్ల ప్రభాకర్, ఎ.బి.యం. పాలెం,
ఆత్మకూరు గ్రామం & మండలం, నంద్యాల జిల్లా.
.... వాది

V/s.

గాడి అచ్చన్న @ బాంబె అచ్చన్న
S/o. గాడి మాసుం, ఎ.బి.యం. పాలెం,
ఆత్మకూరు గ్రామం & మండలం, నంద్యాల జిల్లా.
.... ప్రతివాదులు

పై కోర్టులో పై నెంబరు దావాను అగ్రిమెంటు దరిమిలా షెడ్యూలు ఆస్తిని రిజిష్టరు చేయించి ఇవ్వమని ప్రతివాది పై దాఖలు చేసి సదరు ప్రతివాదికి కోర్టు ద్వారా సమను పంపినను తీసుకొనందున పై కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా సమను నిమిత్తం తేది 17-02-2023 వ తేదీనకు వాయిదా వేసియున్నారు. కావున 17-02-2023 వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో మీరు గాని మీ తరపున లాయరు గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడను.

(కోర్టు వారి అనుమతితో)

ఆత్మకూరు.
వాయిదా : 17-02-2023

ఇట్లు
కె. భాస్కర్,
బి. మోహన్ విజయకుమార్
వాదిపరం అడ్వకేట్స్,
నందికొట్కూరు, నంద్యాల జిల్లా.